మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 06.04.2026 | సంపుటి : 01 | సంచిక : 90 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 06.04.2026 | Volume : 01 | Issue : 90 | Pages : 08 | Cost : 2/- |


విలేకరులు కావలెను
Ph:9440032006

## విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

### - అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ



**గౌహతీ ఏప్రిల్ 05:** ప్రజల మధ్యన విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ విద్వేషం వ్యాప్తి చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో అసోంలోని బిశ్వనాథ్ చరియాలీలో ఆదివారం నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను విద్వేషం విరజిమ్మే నేతగా ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే.. హిమంత క్షమాపణలు కోరినా.. వదిలిపెట్టబోమని, చట్టపరంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని మిగతా2లో...

## ఎల్పీజీ కష్టాలు

కిలో రూ.500కి చేరిక

భారంగా 'ఛోటా' సిలిండర్

పేదలు, వలస కార్మికులకు తప్పని తిప్పలు

బ్లాక్ మార్కెట్ దందాను కట్టడి చేయలేని ప్రభుత్వాలు



2లో

## అమెరికాకు మరో ఎదురు దెబ్బ

రెస్క్యూ విమానాన్ని కూల్చేసిన ఇరాన్..ఐదుగురు మృతి

దిగిరాకుంటే నరకమే : ట్రంప్ అల్టిమేటం

పట్టించుకోని టెహ్రాన్

గల్ఫ్‌పై కొనసాగుతున్న దాడులు



**ఇరాన్, ఏప్రిల్ 05:** ఇరాన్‌పై సాగిస్తున్న యుద్ధంలో అమెరికా దళాలకు మరో ఎదురు దెబ్బ తగిలింది. అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చేయడం, దానిలో ఉన్న ఇద్దరు పైలట్లలో ఒకరు గల్లంతైన విషయం తెలిసిందే. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టిన రెస్క్యూ విమానాన్ని కూడా కూల్చేశామని మిగతా2లో...

## నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు

# దిక్సూచి

● బుద్వేలులో హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన ● కార్యనిర్వాహక వ్యవస్థతో కలిసి పనిచేయాలి ● అప్పుడే రాజ్యాంగం సజీవం: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 05:** రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ మిగతా2లో...



## భారత ఆర్థిక వృద్ధి రేటులో కోత

### ఆరు శాతానికి తగ్గింపు : మూడీస్ నివేదిక

**న్యూఢిల్లీ ఏప్రిల్ 05:** మూడీస్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాలను 6శాతానికి తగ్గించింది. గతేడాది ఆర్థిక వృద్ధి 6.8 శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంతో వృద్ధి వేగం మందగిస్తోందని, ద్రవ్యోల్బణాన్ని పెంచే ప్రమాదం ఉందని మూడీస్ పేర్కొంది. భారతదేశ క్రెడిట్ రేటింగ్స్‌పై నివేదికను మూడీస్ ఆదివారం విడుదల చేసింది. యుద్ధం కారణంగా దీర్ఘకాలిక అంతరాయాలు ముఖ్యంగా ఎల్‌పీజీ రవాణా కారణంగా భవిష్యత్తులో గృహాలకు ఎల్‌పీజీ కొరత, అధిక ఇంధన, రవాణా ఖర్చులకు అలాగే దిగుమతి చేసుకున్న ఎరువులపై భారత్ ఆధారపడటంతో ఆహార ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చని పేర్కొంది."పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా అధిక ధరలు, పెరిగిన మిగతా2లో...

## నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూకుంభకోణం

373 ఎకరాల భూమిని తన్నుకుపోతున్న కాంగ్రెస్ పెద్దలు

కబ్జా కంపెనీల వెనుక మంత్రి పొంగులేటి కుటుంబం

అధికార పార్టీ నేతల ఆక్రమణలు హైడ్రాకు కనిపించడం లేదా?

ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకోకుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో అక్కడికి వెళ్తాం : మాజీమంత్రి హరీశ్‌రావు హెచ్చరిక




2లో

## జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోంది

### - ఏపీ మంత్రుల తీవ్ర విమర్శలు



**అమరావతి, ఏప్రిల్ 05:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోందని పార్థసారథి వ్యాఖ్యానించారు. విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు మిగతా2లో...

## నేడు బిజెపి ఆవిర్భావ దినోత్సవం

కమలనాథులు చురుగ్గా పాల్గొనాలి

ప్రతి ఇంటిపై జెండా రెపరెపలాడాలి: పార్టీ చీఫ్ రాంచందర్ రావు పిలుపు



**హైదరాబాద్ ఏప్రిల్ 05:** బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమ వారం (6న) పార్టీ శ్రేణులు పార్టీ నిర్దేశిం చిన వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని, ఇంటి యజమాని అనుమతితో వారి ఇంటిపై పార్టీ జెండా ఎగుర వేయాలని ఆయన సూచించారు. దీంతో జాతీయ గౌరవ భావన, ప్రజా భాగస్వామ్యం, పార్టీ పట్ల ప్రజల ఆత్మీయ అనుబంధం మరింత బలపడుతోంది. అనేక ప్రాంతాల్లో ఈ కార్యక్రమానికి ఎంతో సానుకూల స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు.దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకోనున్నారని ఆయన చెప్పారు. వేడుకలకు ముందు రోజే ప్రతి బూత్‌లో, ప్రతి ప్రాంతంలో పార్టీ కార్యకర్తలు ఇప్పటికే పార్టీ జెండాను ఆవిష్కరించడం ప్రారంభించి, పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి మిగతా2లో...




## తెలంగాణ సక్సెస్‌ఫుల్ స్టార్టప్

ఎఐ, లైఫ్‌సైన్సెస్, ఫిన్‌టెక్, అగ్రిటెక్ తదితర రంగాల సమ్మేళనంతోనే వృద్ధి సాధ్యం విదేశాల్లోని మన విద్యార్థులు, నిపుణులు భారత

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి కొలంబియా బిజినెస్ స్కూల్ 'ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్'లో కెటిఆర్ ప్రసంగం

**హైదరాబాద్ ఏప్రిల్ 05:** స్వతంత్ర భారతదేశంలో అత్యంత విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అభివర్ణించారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ప్రతిష్టాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో జరిగిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను మిగతా2లో...

## ఆప్ నేతలకు రాఘవ చద్దా కౌంటర్

### - సినిమా ఇంకా ఉందని వీడియోలతో ఎదురుదాడి



**న్యూఢిల్లీ ఏప్రిల్ 05:** పంజాబ్ వేదికగా ఆమ్ ఆద్మీపార్టీలో సంక్షోభం ముదిరింది. ఆప్ రాజ్యసభ సభ్యులు ఎంపి రాఘవ చద్దా ఆదివారం పార్టీ నాయకత్వంపై ఎదురుదాడికి దిగారు. సినిమా అయిపోలేదు. ఇంకా మిగిలే ఉంది. పైగా ఇప్పుడే అసలు సినిమా అంటూ వీడియోలు విడుదల చేశారు. పార్లమెంట్‌లో పంజాబ్ సమస్యలను రాఘవ ప్రస్తావించడం లేదనే పార్టీ అంతర్గత వాదనను మిగతా2లో...

# ఎల్పీజీ కష్టాలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 05:** మధ్యప్రాచ్య యుద్ధం వల్ల ఎల్పీజీ సరఫరా తీవ్రంగా ప్రభావితమైంది. 14.2 కిలోల గృహ సిలిండర్ బ్లాక్ మార్కెట్‌లో రూ.3000 వరకు అమ్ముడవుతోంది. అధికార ధర మాత్రం రూ.914 మాత్రమే. 5 కిలోల సిలిండర్ రీఫిల్ ధర కిలోకు రూ.400-500కు పెరిగింది. ఈ పరిస్థితిలో చిన్న సిలిండర్ ధర పెద్దదాని కంటే ఎక్కువైంది. అందుకే 'ఛోటా' సిలిండర్ ఇప్పుడు 'పెద్దది'గా మారిందని భావిస్తున్నారు. వలసకార్మికులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు ఈ ఐదు కిలోల సిలిండర్‌పై ఆధార పడుతుంటారు. కానీ ప్రస్తుత ధరల వల్ల రీఫిల్ చేయించడం మోయలేని భారంగా మారుతోంది. నోయిడాకు చెందిన పునీత్‌కుమార్ తన పాత ఐదు కిలోల చోటు సిలిండర్‌ను తిరిగి ఉపయోగించాలని భావించాడు. కానీ ఎల్పీజీ కొరత కారణంగా దాన్ని రీఫిల్ చేయించుకోలేకపోయాడు. ధరలు చాలా ఎక్కువగా ఉండటంతో, సాధారణ 14 కిలోల సిలిండర్ కోసం వేచి ఉండడమే మంచిదనుకున్నాడు. నోయిడాలోని రాహుల్ రంజన్ కూడా కిలోకు రూ.400 చెల్లించాలని అడిగారని చెప్పారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) చట్టబద్ధంగా 'చోటు', 'మినీ', 'అప్పు' అనే ఐదు కిలోల సిలిండర్లను అందిస్తున్నాయి. కానీ వాటి లభ్యత సమస్యగా మారడం ఆందోళనకరమని విశ్లేషకులు చెప్తున్నారు. ప్రభుత్వం సరఫరా నిలకడగా ఉంటుందని చెప్పినా.. చాలా చోట్ల పది నుంచి 45 రోజుల వరకు సిలిండర్ డెలివరీ ఆలస్యం జరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఎల్పీజీ కోసం ప్రజలు గొడవలకు దిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా చిన్న సిలిండర్‌పై ఆధారపడే వలస కార్మికులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. అధిక ధరల కారణంగా కొంతమంది తమ గ్రామాలకు తిరిగి వెళ్లిపోయారు. నోయిడాలోని ఒక స్ట్రీట్ ఫుడ్ విక్రేత గ్యాస్ కొనలేక బొగ్గు స్టవ్‌కు మారాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఆ తర్వాత అతను స్వగ్రామానికి వెళ్లిపోయాడు. చిన్న సిలిండర్ ఒకప్పుడు మధ్యతరగతి వారికి గుర్తుగా ఉండేది. ఇప్పుడు అదే పేదలకు జీవనాధారం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దాన్ని పొందడం కష్టమైంది. ముంబయి, ఢిల్లీ వంటి నగరాల్లో చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు ఈ సిలిండర్లపై ఆధారపడుతుంటారు. కానీ ఇప్పుడు వాటి రీఫిల్ ధరలు అధికంగా ఉండటంతో వ్యాపారం కొనసాగించడం కష్టమవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్ దందా సాగుతోంది. పోలీసులు బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నా.. అక్రమ దందా మాత్రం ఆగటం లేదు. ప్రభుత్వం ఈ మినీ సిలిండర్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. వలస కార్మికులకు 30,000 సిలిండర్లు పంపిణీ చేశారు. మార్చి 23 తర్వాత 3.9 లక్షల సిలిండర్లు అమ్ముడయ్యాయి. అయితే ధర కూడా పెరిగి రూ.649కు ఎగబాకింది. ఈ సిలిండర్లు సులభంగా పొందవచ్చని కంపెనీలు చెప్తున్నా.. వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. చాలా చోట్ల అవి అందుబాటులో లేవని ప్రజలు చెప్తున్నారు. బుకింగ్ చేసినా స్టాక్ లేదని చెప్పడం, హెల్ప్‌లైన్ పని చేయకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ప్రజలు ప్రభుత్వాలు, అధికార యంత్రాంగాల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాకు మరో ఎదురు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ రివల్యూషనరీ గార్డులు ప్రకటించారు. పైలట్‌ను రక్షించామంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన తర్వాత ఇరాన్ మీడియా ఓ వార్తను అందిం చింది. దాని ప్రకారం...కూలిపోయిన యుద్ధ విమానానికి చెందిన పైలట్ కోసం గాలింపు జరుపుతున్న అమెరికా రెస్క్యూ విమానం సీ-130ని ఇస్ఫహాన్ దక్షిణ ప్రాంతంలో ఐఆర్‌జీసీ ధ్వంసం చేసింది. ఖతార్ మీడియా కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. గాలింపు చర్యలు చేపట్టిన విమానాలకు రీఫ్యూయలింగ్ చేయడానికి సీ-130 వచ్చింది. అయితే అందులోని సిబ్బంది ఏమైందీ తెలియలేదు. గాలింపు సమయంలో ఇరాన్ దళాలు అనేక అమెరికా విమానాలను ధ్వంసం చేశాయి. ఈ సందర్భంగా ఇరాన్ దళాలు జరిపిన దాడులలో ఐదుగురు చనిపోయారు. కూల్చివేతకు గురైన వాటిలో సీ-130 విమానంతో పాటు రెండు బ్లాక్‌హాక్ హెలికాప్టర్లు కూడా ఉన్నాయి. **పైలట్‌ను రక్షించాం : ట్రంప్** ఇరాన్‌లో చిక్కుపోయిన రెండో పైలట్‌ను రక్షించామని, ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వతాల్లో అతనిని గుర్తించారని, ప్రస్తు తం అతను అమెరికా బలగాల రక్షణలో ఉన్నాడని తెలిపా రు. పైలట్‌ను తీసుకొని రావడానికి ప్రపంచంలోనే అత్యం త ప్రాణాంతక ఆయుధాలతో అనేక విమానాలను పంపా మన్నారు. పైలట్ గాయపడినప్పటికీ కోలుకుంటు న్నాడని చెప్పారు. **ఇరాన్ సీనియర్ అధికారులను చంపేశాం** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై జరిపిన దాడులలో ఆ దేశానికి చెందిన పలువురు సీనియర్ సైనికాధికారులు చనిపోయారని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. దాడికి సంబంధించి ఒక నిమిషం ఏడు సెకన్ల నిడివి కలిగిన వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. అందులో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. ఆకాశంలో దట్టమైన పొగలు అలము కున్నాయి. అయితే ఈ దాడులు ఎప్పుడు జరిగిందీ ట్రంప్ వెల్లడించలేదు. తమతో ఒప్పందం చేసుకొని, హర్మూజ్ జలసంధిని తెరవని పక్షంలో నరకాన్ని చవిచూడాల్సి ఉంటుందంటూ హెచ్చరిక జారీ చేసిన తర్వాత ట్రంప్ ఈ వీడియోను విడుదల చేయడం గమనార్హం. ఇరాన్ కూడా ఈ దాడులపై ఇంతవరకూ స్పందించలేదు. ఇదిలావుండగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన ఇరాన్ కమాండర్ ఖస్సెమ్ సోలైమని బంధువుగా గుర్తించిన ఓ మహిళ శాశ్వత నివాస హోదాను అమెరికా రద్దు చేసింది. సొలైమని బంధువు హమిదెహ్ సొలైమని అఫ్షర్‌ను, ఆమె కుమార్తెను ఇమ్మిగ్రేషన్ అధికారులు నిర్బంధించారని, వారిని దేశం నుంచి బయటికి పంపే ప్రయత్నం జరుగుతోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చెప్పారు. **కువైట్ చమురు సెక్టార్ కాంప్లెక్స్‌పై ఇరాన్ దాడి** గల్ఫ్‌లోని కువైట్‌పై ఇరాన్ ఆదివారం విరుచుకు పడింది. షువైఖ్ చమురు సెక్టార్ ప్రాంగణంపై డ్రోన్ దాడి జరిపింది.

# నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్-1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్-2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు. **ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి** కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది.

# నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూకుంభకోణం

**హైదరాబాద్, ఏప్రిల్ 05:** హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో రూ.ఏడు వేల కోట్ల విలువైన భూకుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అక్కడ సర్వేనెంబర్ 613 (కొత్త సర్వే నెంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారని అన్నారు. ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దలు, మంత్రులున్నారని ఆరోపించారు. అందుకే రక్షకులే భక్షకులుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములుగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు లేఖ రాస్తే నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారని గుర్తు చేశారు. కౌసల్య, మమత వంటి మహిళా రైతులు 40 ఏండ్లుగా ఆ భూమినే నమ్ముకుని బతుకుతున్నారని వివరించారు. వారికి రూ.ఐదు లక్షలు, రూ.పది లక్షలు ఆశ చూపి వెళ్లగొట్టాలని చూస్తున్నారనీ, బోర్లు, కంచెలను ధ్వంసం చేశారని అన్నారు. నాదర్‌గుల్ భూములు శివరాజ్ బహదూర్‌వేనని ఆయన చెప్పినా 2005లోనే ఆర్డీవో ప్రభుత్వ భూమి అని స్పష్టం చేశారని చెప్పారు. 2017లో హైకోర్టు కూడా ఇది ప్రభుత్వ భూమి అంటూ చెప్పిందన్నారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలుండే అవకాశం లేదనీ, అయినా 2016లో శివరాజ్ బహదూర్ ఆ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ కంపెనీలకు విక్రయించారని అన్నారు. చట్టంలోని సెక్షన్ ఎనిమిది, సెక్షన్ 17 ప్రకారం ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా భూములను అమ్మే హక్కు లేదన్నారు. ఆ విక్రయాలు చెల్లవనీ, ఇది సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారని గుర్తు చేశారు. ఆర్డీవో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆ కంపెనీలు హైకోర్టుకు వెళ్తే ఆర్డీవో నిర్ణయమే సరైనదనీ, ఆ భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ స్పష్టం చేశాయని వివరించారు. అమ్మిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారనీ, ప్రస్తుతం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం వద్ద ఆ కేసు మంగళవారం విచారణకు రానుందని అన్నారు. భూభారతి పోర్టల్‌లో చూసినా అది ప్రభుత్వ భూమి ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గానే చూపిస్తోందని వివరించారు. చెరువులను కాపాడుతున్నానని చెప్పే రేవంత్‌రెడ్డికి నాదర్‌గుల్ భూకబ్జాలు కనిపించడం లేదా?అని ప్రశ్నించారు. ఈ భారీ భూ కుంభకోణం, భూ కబ్జా కంపెనీల వెనుక రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబమే ఉందని ఆరోపించారు. పేదల ఇండ్లు కూలగొట్టే 'హైడ్రా'కు అధికార పార్టీ నేతల కబ్జాలు, చెరువుల ఆక్రమణలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాదారులను అరెస్ట్ చేసి, రైతులను భూముల్లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. నాదర్‌గుల్ భూములపై సోమవారం ఉదయం వరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి అక్కడికి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ అన్నారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా రాహుల్ పేర్కొన్నారు. అసోంకు చెందిన సుప్రసిద్ధ గాయకుడు, కీర్తిశేషులు జుబిన్ గర్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ భావజాలం కూడా అలాంటిదేనని, ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే తమ సిద్ధాంతమని తెలిపారు. అస్సాంలో తాము అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో దోషులను 100 రోజుల్లోగా శిక్షిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక తరగతులకు షెడ్యూలు తెగ (ఎస్టీ) హోదా ఇస్తామని, తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిమంత నేతృత్వంలోని బీజేపీ సర్కారు రాష్ట్ర ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వద్ద ఉందన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని బీజేపీ ఏటీఎంగా మార్చేశారని విమర్శించారు.

# భారత ఆర్థిక వృద్ధి రేటులో కోత

(మొదటి పేజీ తరువాయి)

ముడి సరుకుల వ్యయాల మధ్య ప్రయివేట్ వినియోగం క్షీణించడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం బలహీనం కావడం భారతదేశ ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం దృష్ట్యా 2026-27లో వాస్తవ జిడిపి వృద్ధి రేటు గతంలో 6.8 స్థాయి నుండి తగ్గి 6శాతానికి పరిమితమవుతుందని అంచనావేస్తున్నాం" అని మూడీస్ నివేదిక తెలిపింది."ప్రస్తుతం ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నప్పటికీ.. భౌగోళిక, రాజకీయ ఇబ్బందులు ద్రవ్యోల్బణ అంచనాలను పెరుగుదల దిశగా మళ్లించాయి" అని మూడీస్ పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరంలో 2.4శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, 2027లో సగటున 4.8శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. ద్రవ్యోల్బణ ముప్పు తలెత్తడం, వృద్ధి బలంగా కొనసాగడంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో పాలసీ రేట్లు స్థిరంగా కొసాగవచ్చు లేదా క్రమంగా పెరగవచ్చు అని పేర్కొంది. పెరిగిన చమురు, గ్యాస్, ఎరువుల ధరలు నిర్దేశిత సబ్సిడీపై ఒత్తిడిని తీవ్రతరం చేస్తాయని, ఫలితంగా బడ్జెట్‌తో పోలిస్తే రాబడి క్షీణతతో పాటు అధిక వ్యయాలకు దారితీయవచ్చని పేర్కొంది.

# జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

జగన్‌కు లేదని అన్నారు. మంగళగిరిలో మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదని, కానీ జగన్‌ను చూస్తే ఆయనే గుర్తుకొస్తున్నారని చెప్పారు. మూడు రాజధానుల పేరుతో ఆయన మూడు ముక్కలాట ఆడారని పార్థసారథి విమర్శించారు. తాను చెప్పిందే అందరూ వినాలనే ధోరణివల్లే ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి భూములు ఇచ్చారని, అలాంటి రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. మరోవైపు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతిపైన, అమరావతిపైన జగన్‌కు ఎందుకంత కక్ష..? అని ప్రశ్నించారు. జగన్ మొదట అమరావతిని రాజధానిగా అంగీకరించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించామని ఆయన చెప్పారు. జగన్‌కు విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి అన్నారు.

# నేడు బిజెపి ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్ళడం సంతోషకరమని అన్నారు. బిజెపి కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని జాతీయ సేవ, జాతీయత, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిబద్ధత అనే విలువలతో ముందుకు సాగే ఒక మహత్తర జాతీయ ఉద్యమం అని పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త దేశం ముందు - పార్టీ తరువాత - స్వయం చివర అనే భావంతో, పార్టీ సిద్ధాంతాలను మరింతగా ప్రజలకు చేరువ చేసే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. నలభై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని నలభై ఆరు సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తమ పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలవడం మనందరికీ గర్వకారణం అని ఆయన వివరించారు. గతంలో జనసంఘ్‌గా ప్రారంభమైన ఈ ప్రయాణం, 1980లో ముంబైలో అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకుని, తన సిద్ధాంత బలం, క్రమశిక్షణ గల కార్యకర్తల శ్రమ, జాతీయ సేవ పట్ల అచంచల నిబద్ధతతో ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని రాంచందర్ రావు వివరించారు. దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చామని, అంతేకాక, రాబోయే కాలంలో కూడా మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రజలు నిర్ణయించుకున్నట్టుగా స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన తెలిపారు. అటల్ బిహారీ వాజపేయి, నరేంద్ర మోదీ దేశ ప్రధాన మంత్రులైన తర్వాతనే భారత్ నిజమైన ఆర్థిక మార్పును, అభివృద్ధి యొక్క కొత్త యుగాన్ని చూడడం ప్రారంభించిందని ఆయన వివరించారు. వారిరువురి నాయకత్వం దేశానికి కొత్త దిశను చూపి, అభివృద్ధిని వేగవంతం చేసి, మరింత బలమైన, ఆత్మనిర్భరమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి పునాది వేసిందని రాంచందర్ రావు తెలిపారు.

# తెలంగాణ సక్సెస్‌ఫుల్ స్టార్టప్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించి తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని ఆయన వివరించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత దశాబ్ద కాలం పాటు జరిగిన అభివృద్ధి గురించి కెటిఆర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ పోరాటం ద్వారా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనం. తాము అవకాశాల కోసం ఎదురు చూడలేదు అని, వాటిని అందిపుచ్చుకునేందుకు అద్భుతమైన పాలసీలను తయారు చేశామని తెలిపారు.

# ఆప్ నేతలకు రాఘవ చద్దా కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తోసిపుచ్చారు. పార్లమెంట్‌లో తన ప్రసంగాలను తెలియచేస్తూ తాజాగా మూడు నిమిషాల వీడియోను వెలువరించారు. నిజానిజాలు ఈ దృశ్య శ్రవణ సాధనాలు తెలియచేస్తామని స్పందించారు. తనకు వ్యతిరేకంగా పార్టీలో తప్పుడు కథలతో ప్రచారానికి దిగుతున్నారని, దీనికి తాను ప్రతిస్పందన ఇచ్చుకోవల్సి ఉంటుందని తెలిపారు. రాజ్యసభలో ఆప్ ఉపనేత పదవి నుంచి ఇటీవల ఆయనను తొలిగించారు. ఇది వివాదాస్పదం అయింది. పంజాబ్ విషయాలను తాను ప్రస్తావించడం లేదని చెప్పడం కించపర్చడమే అని పేర్కొన్నారు. పంజాబ్ తనకు ఓ మైక్ అనుకోరాదని, అంతకు మించి ఓ ఇల్లు, తన ఆత్మ అని తెలిపిన రాఘవ పంజాబ్ కోసం స్పందించడం తన బాద్యత అని తేల్చిచెప్పారు. రైతులకు కనీస మద్దతు ధరలు, భగత్ సింగ్‌కు భారత్ రత్న, భూగర్భ జలాల తగ్గుముఖం, నన్‌కానా సాహిబ్ కారిడార్ వంటి విషయాలపై మాట్లాడానని తెలిపారు. సంబంధిత వీడియోలు అందరి ముందుంచుతున్నాను మిత్రమా అని సవాలు విసిరారు. పంజాబ్ ఎమ్మెల్యేలు ఎన్నుకోవడం వల్లనే రాజ్యసభకు చద్దా వెళ్లారని, అయితే ఆయన పల్లెతు మాట కూడా పంజాబ్ కోసం మాట్లాడటం లేదని పంజాబ్‌లోని ఆప్ నాయకత్వం విమర్శిస్తోంది. ఆయన మౌనం దేనికి సంకేతం అని పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా, ఆప్ పంజాబ్ విభాగం అధ్యక్షులు అమన్ ఆరోరా , సీనియర్ నేత కుల్దీప్ సింగ్ ధాలీవాల్ చేస్తున్న విమర్శలకు ఇప్పుడు గౌరవప్రదంగానే రాఘవ కౌంటర్ ఇచ్చారు.

# డ్రైవింగ్ లైసెన్స్ కు కొత్త నిబంధనలు పాటించాలి...!

- యాదాద్రి భువనగిరి జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి సాయి క్రిష్ణా.



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజావాణి వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :**రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్స్ జారీ విధానంలో కీలకమైన మార్పులు చేసింది. ఇప్పడి వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే రెండు దశల విధానం అమలులో ఉండే ది. కానీ , ఇకపై మూడు దశల విధానం ద్వారా మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా గైడ్ లైన్స్‌ను రూపొందించారు. బాధ్యతా యుతమైన డ్రైవర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. మూడంచెల విధానం సుప్రింకోర్టు మార్గ దర్శకాలను అనుసరించి ఈ విధానాన్ని రూపొందించారు. ఈ కొత్త విధానం ప్రకారం , లెర్నర్ లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకోవాలి అంటే మొదట అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహించే ఆన్‌లైన్ రోడ్డు భద్రతా అవగాహన కోర్సును పూర్తి చేయాలి. ఈ కోర్సు మొత్తం మూడు గంటల పాటు ఉంటుంది. ఆరు మాడ్యూల్స్‌గా ఉంటుంది. ఇందులో ట్రాఫిక్ నిబంధనలు , సురక్షిత డ్రైవింగ్ పద్దతులు , ప్రమాదాల కారణాలు వంటి అంశాలను స్పష్టంగా వివరించనున్నారు. ఈ పద్దతిలో ప్రత్యేకంగా వీడియోల ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం. నిజ జీవితంలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ డ్రైవర్లు చేస్తున్న పొరపాట్లను అర్థమయ్యే లా వివరిస్తారు. చేస్తున్న తప్పులతో పాటు , అద్దాల వినియోగాన్ని కూడా తెలియజేస్తారు. అంతేకాదు , ఓవర్ టేకింగ్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు..రాత్రి డ్రైవింగ్ విధానం వంటి అంశాలు ఇందులో ఉంటాయి. యూనిక్ నంబర్ ఈ కోర్సు పూర్తయ్యాక అభ్యర్థులకు ఓ యూనిక్ సర్టిఫికేట్ నంబర్‌ను ఇస్తారు. ఈ నంబర్ ఉన్నవారికే ఎల్.ఎల్.ఆర్ కోసం అప్లై చేసు కుంటారు. దీన్నిబట్టి అభ్యర్థులు ఈ ఆన్‌లైన్ కోర్సు పూర్తి చేయకుండా లైసెన్స్ ప్రక్రియలో ముందుకు వెళ్లడం అసాధ్యమని చెప్పాలి. అయితే , ఈ పరీక్షను ఇంటినుంచే కంప్యూటర్ ద్వారా లేదా గుర్తింపు పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో కూడా పరీక్షను రాయ వచ్చు. దళారీల ప్రభావం తగ్గి వ్యవస్థలో పార దర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. భారీ ప్రమాదాలు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.7 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. అనుభవం లేని డ్రైవర్లు , ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవడం ఈ ప్రమాదాలకు కారణాలుగా మారుతున్నాయి. ప్రమాదాలను వీలైనంత వరకు తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అయితే , మూడంచెల విధానం అమలులోకి రావడంతో ఇక నుంచి లైసెన్స్ పొందడం కొంత మేర కఠినంగా మారినా , ప్రజల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. డ్రైవర్లు రోడ్డుపైకి రావడానికి ముందు సరైన అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని ఈ కొత్త విధానం తెలియజేస్తోందని యాదాద్రి భువనగిరి జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి సాయి క్రిష్ణా తెలిపారు.

## ఆళ్లపల్లిలో ఆదివాసీ జేఏసీ సమావేశం -- అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపు



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం ఫిబ్రవరి :**ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమితి ( జేఏసీ ) ఆధ్వర్యంలో సమావేశం పాయం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ ఆశయాలను సమాజంలో మరింత బలంగా ప్రతిష్టించాల్సిన అవసరం ఉందన్నారు.విద్య ద్వారా చైతన్యం పొందడం, హక్కుల కోసం పోరాడడం, ఐక్యంగా ఉండడం సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించిందని గుర్తుచేశారు.నేటి పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యతగా మారిందని, అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా జరిగే అన్యాయాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే దేశాభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొగ్గల గాదే రాజు, కొమరం వెంకట కృష్ణంరాజు, జోగ సర్వేశ్, గొగ్గల వినోద్, సాగబోయిన సురేష్, ఏడూళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అధికార అహంకారం మా....

- అన్ని పార్టీలను కలుపుకొని జయంతి ఉత్సవాలు నిర్వహించాలి.
- అధికార పార్టీ తీరుపై రాజకీయ వర్గాల ఆగ్రహం.
- దళితుల గౌరవానికి ప్రత్యేకగా నిలిచింది బాబు జగ్జీవన్ రాయ్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05**మహనీయుడు , దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని కనీసం రాజకీయ పార్టీలకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దేశ ఉప ప్రధాని గా సేవలందించిన మహాను భావుడి జయంతి వంటి ముఖ్యమైన కార్యక్రమాన్ని నిర్లక్ష్యంగా నిర్వహిం చడం బాధాకరమని రాజకీయ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.అన్ని పార్టీలను కలుపుకుని ఘనంగా నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని సరైన సమాచారం ఇవ్వకుండా నిర్వహించడ మే కాకుండా , ఒక ఎమ్మెల్యే కోసం జయంతి కార్యక్రమాన్ని ఆలస్యం చేయడం , సమయపాలన పాటించకపోవడం తీవ్ర అభ్యంతర కరమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులే ఇలా ప్రవర్తించడం దుర దృష్టకరమని పేర్కొన్నారు.ప్రజా స్వామ్యంలో ప్రతి వర్గానికీ గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని , ముఖ్యంగా దళితుల గౌరవానికి ప్రతీకగా నిలిచిన బాబు జగ్జీవన్ రామ్ జయంతిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఎమ్మెల్యే కోసం కార్యక్రమాన్ని ఆపడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన ప్రాధాన్యతలను ప్రజలకు స్పష్టంగా చూపించిందని ఆరోపించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ , భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. అలాగే , అన్ని పార్టీలను గౌరవిస్తూ , సమయపాలన పాటిస్తూ ప్రజా కార్య క్రమాలను నిర్వహించాలని కోరుతున్నామని అన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రామ్ గారి జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**ప్రజావాణి శాయంపేట :**మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శాయంపేట మండల పార్టీ అధ్యక్షుడు ధూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త,సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త అని,జగ్జీవన్ రామ్ గారి జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్మించి బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్రమైన కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నూర్జాన్పల్లి సర్పంచ్ రాజీరు మైలారం ఉప సర్పంచ్ మసికె కుమారస్వామి బాసని రవి మారపల్లి కటయ్య మామిడి సుదర్శన్ కొల శీను కొమ్ముల విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 5:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాళ్లమల్కాపురం గ్రామ సర్పంచ్ కుర్రి మహేష్ గారు బాబూజీ చిత్రపటానికి పూలమాలవేసి, కొబ్బరికాయ కొట్టి, నీవాళ్లు అర్పించి,మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు "బాబూజీ"గా ప్రసిద్ధి చెందిన, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు మరియు ప్రముఖ రాజకీయ నాయకుడు. ఆయన భారతదేశపు మొదటి కార్మిక మంత్రిగా, రక్షణ మంత్రిగా (1971 యుద్ధ సమయంలో), మరియు ఉప ప్రధానిగా (1979) సేవలందించారు. 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ రికార్డు ఆయనది. 1935లో 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపనలో కీలక పాత్ర పోషించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. 1936 నుండి 1986 వరకు, దాదాపు 50 సంవత్సరాల పాటు నిరంతర పార్లమెంటరీ సేవ చేసి రికార్డు సృష్టించారు.రక్షణ మంత్రిగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో మరియు వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా దేశ ఆహార సంక్షోభాన్ని అధిగమించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఇటి కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, గరిడేపల్లి మత్స్యశాఖ చైర్మన్ చామకూరి దశరథ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పిట్ట సైదులు, మండల కళాకారుల సంఘం రంగస్థల పండిట్ తోడేటి వెంకటేశ్వర్లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం కాశయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, సర్వారం పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి నాగరాజు( డాన్సర్ కాశి), జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, ప్రచార కార్యదర్శి ఆలంపల్లి శేఖర్, ఆరవ వార్డు నెంబర్ కొత్తపల్లి వెంకన్న, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు మచ్చ హుస్సేన్, పెండెం సైదులు, పిట్ట నాగార్జున, మచ్చ రాంబాబు, మొదలైన వారు పాల్గొన్నారు

## గాయకుడు రఘుకుల తిలకా పాడిన కొండల స్వామి కి ఘనంగా సన్మానం చేసిన

- శ్రీరామదాసు భక్తి మండలి దేవస్థానంలో ఆలయ ఈవో చేతుల మీదుగా వేద పండితుల సమక్షంలో శాలువాతో సత్కరించి





**జమ్మికుంట ఏప్రిల్ 5( ప్రజావాణి):**శ్రీరామదాసు భక్తి మండలి చెల్పూర్ వారి ఆహ్వానం మేరకు భద్రాచలం విచ్చేసిన గాయకుడు రఘుకుల తిలక పాటతో పాటు ఎన్నో భజన పాటలు పాడి తన గాన మాధుర్యంతో ప్రజలను భక్తి పరవశ్యంలో ఓలలాడిస్తున్న కొండల స్వామిని శ్రీరామదాసు భక్తి మండలి చెల్పూర్ జయశంకర్ భూపాలపల్లి వారు భద్రాచల దేవస్థానంలో ఆలయ ఈవో చేతుల మీదుగా వేద పండితుల సమక్షంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కొండల స్వామి మాట్లాడుతూ తన గాత్రం ద్వారా దైవ సేవ చేసే అదృష్టం కలగడం పూర్వ జన్మ సుకృతమని ఆ సీతారామ చంద్రుల కృపతో తన గాత్రం సహకరించినంత వరకు మరిన్ని భక్తి పాటల రూపకల్పన చేస్తానని పేర్కొన్నారు కార్యక్రమంలో రామదాసు భక్తి మండలి సభ్యులు కొండల స్వామి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మార్కెట్లోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్....!




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05:**గ్యాస్ సిలిండర్ అంటే ఇప్పటి వరకు 14.2 కిలోల ఇంట్లో వాడే సిలిండర్ , హోటల్స్ , రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్ గురించి మనందరికీ తెలుసు..! అయితే , ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటు లోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీల సిలిండర్‌ను ప్రవేశ పెట్టాయి. ఇటీవల గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగిన క్రమంలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇండియన్ , భారత్ , హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దె ఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు , ఉద్యోగులు , వలస కార్మికులకు ఎంతో ఉపయోగ పడుతుంది. దీని వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

అడ్రస్ అవసరం లేదు..

ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరమయ్యేది. అలాగే అప్లికేషన్ ఫారంలు పూర్తి చేయాల్సి వచ్చేది. అయితే 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. కేవలం ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. మీ సమీపంలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు దీనిని తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు.

అతి తక్కువ ధరకే..!

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్ చేసింది. పెట్రోల్ పంపుల్ , కిరాణా దుకాణాలు , సూపర్ మార్కెట్లు , ఇండియన్ పంపిణీ దారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఏ నగరంలో అయినా దీనిని వినియోగించుకోవచ్చు. ఇక భారత్ గ్యాస్ మినీ సిలిండర్ అయితే మీ ఇంటి వద్దకే వచ్చేస్తుంది. 1800224344 నెంబర్‌కు కాల్ చేస్తే రెండు గంటల్లోనే మీ ఇంటికి డెలివరీ చేస్తారు. అయితే , రూ. 25 డెలివరీ ఛార్జీ కట్టాల్సి ఉంటుంది. ఇక హెచ్ పీ గ్యాస్ అప్పు పేరుతో 5 కేజీ ల సిలిండర్ ప్రవేశపెట్టింది. పెట్రోల్ బంకులు , విక్రయ కేంద్రాలు , కిరాణా దుకాణాల్లో దీనిని పొందవచ్చు.

## గూడూరు గ్రామ పంచాయతీ కార్యలయంలో బాబు జడ్జీవన్ రాయ్ కి ఘన నివాళి...

- సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహానీయుడు జడ్జీవన్ రాయ్.
- నివాళులర్పించిన గూడూరు సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05:**స్వాతంత్ర్య సమరయోధుడు , మాజీ ఉప ప్రధాని , సంఘ సంస్కర్త , అణగారిన వర్గాల ఆశాజ్యోతి. సామాజిక న్యాయం కోసం , సమ సమాజ స్థాపన కోసం జీవితాన్ని అంకితం చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రోజు ఆ మహ నీయునికి ఘన నివాళి అర్పించిన గూడూరు గ్రామ సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ , ఉప సర్పంచ్ జనా సత్యనారాయణ , పాలకవర్గ సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్ , రామిడి కుమార్ రెడ్డి , దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్ , అంకర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**ఏప్రిల్ 05 / ప్రజావాణి చింతలపాలెం :** గుడి మల్కాపురం గ్రామం లో పూల మాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సమ్మ శ్రీనివాసరావు మాట్లాడుతూ జగజ్జెవాన్ రామ్ మాజీ ఉప ప్రధాని గా చేసారు సుమారు గా నాలుగు దశాబ్దాలు గా పార్లమెంట్ లో సేవలు అందించారు. దళితులు కోసం ఎన్నో సామజిక సేవలు చేసారు. తెలంగాణ లో రైతు బంధు, దళిత బంధు,కార్యక్రమం శ్రీకారం చుట్టడానికి బాబు జగ్జీవన్ ఆదర్శ లు కారణం అని తెలంగాణ ప్రథమ ముఖ్య మంత్రి కెసిఆర్ కూడా ఎన్నో సందర్భాలు లో చెప్పారు అని సర్పంచ్ చెప్పారు ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ పోలనేది శ్రీనివాసరావు , ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు, వార్డు నెంబర్ పొల్ల రాంబాబు , ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రామ ప్రభాకర్, చిలక ల వెంకటేశ్వర్లు, గందరపు వెంకటరమణ, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

- అనారోగ్యంతో చనిపోయిన కందుకూరి గురవయ్య కుటుంబానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు ప్రగాఢ సానుభూతి



**చిలుకూరు ఏప్రిల్05(ప్రజావాణి):**చిలుకూరు మండల కేంద్రంలో జెజెఆర్ నగర్ కాలనీకి చెందిన కందుకూరి గురవయ్య గత ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినాడు,అతని భార్య రాణి కూడా చనిపోవడంతో వారి ఇద్దరు పిల్లలు వర్షిణి, అంజి నిరుపేద కుటుంబంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, అనంతరం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ మాట్లాడుతూ గురవయ్య కుటుంబ సభ్యులకు వారిద్దరి పిల్లలకు భవిష్యత్తులో కూడా ఎమ్మార్పీఎస్ అండగా ఉంటదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు, ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రామకృష్ణ, వడ్డేపల్లి వీరబాబు, నూకపంగు వెంకటి, కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, బాయిల్లా సురేష్, కందుకూరి లచ్చయ్య, కందుకూరి గురునాధం, కందుకూరి చిన్న వెంకటేశ్వర్లు, భారతమ్మ, అంజి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# గుగ్గిళ్ల గ్రామంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**బెజ్జంకి, ఏప్రిల్ 5(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లోని గుగ్గిళ్ల గ్రామంలో సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, నవభారత నిర్మాత,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించు కుని ఆదివారం గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలచే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లయ్య మాట్లాడుతూ, సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దేశానికి శాశ్వత ప్రేరణగా నిలిచిందని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని,ఆయన ఆలోచనలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడుతూ, అలాగే ఆయన యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం,న్యాయం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దుగ్యాన్ని లావణ్య-మోహన్,వార్డు సభ్యులు కొంకటి కుమార్,సీత రేణుక,కొంకటి సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,కరాబర్ అశోక్,గుగ్గిళ్ల సునీల్, గుగ్గిళ్ల రాజేష్, మైల బాలయ్య, నిమ్మ సుధాకర్ రెడ్డి,కిష్టస్వామి, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో జిల్లా న్యాయమూర్తుల దర్శనం



**బెజ్జంకి,ఏప్రిల్ 5(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా న్యాయమూర్తులు దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భం గా సాయి రమాదేవి,అదనపు జిల్లా న్యాయమూర్తి జయ ప్రసాద్లకు ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రభాకర్తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# డ్రైన్ కట్టినా రోడ్డు పైకే మురుగు అనే వార్త పై స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్...

- రోడ్డు పైకి మురుగు రాకుండా చర్యలకు ఆదేశాలు....
- ప్రజలకు ఇబ్బందులు తలెత్తే విధంగా పనులు చేస్తే సహించేది లేదని అధికారులకు హెచ్చరిక..
- కోదాడ పట్టణ ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి... మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు...



**కోదాడ, ఏప్రిల్ 05/ ప్రజావాణి :** కోదాడ మునిసిపల్ పరిధిలోని 13 వ వార్డు నయా నగర్ అనంత గిరి రోడ్ లో డ్రైన్ కట్టినా రోడ్డు పైకే మురుగు అనే వార్త పై స్పందించిన కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు స్పందించారు. ఆదివారం అవార్డు కౌనిలర్ గుర్వమ్మ సైది బాబు తో కలిసి రోడ్డు పైకి వస్తున్న మురుగును పరిశీలించారు. రోడ్డుపైకి మురుగు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బందిని రప్పించి మురుగు డ్రైనేజ్ లోకి వెళ్ళే విధంగా చర్యలను ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అధికారులు పనులు చేస్తే సహించేది లేదన్నారు. అస్తవ్యస్తంగా నిర్మించిన డ్రైనేజ్ ను చూసి అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ఏ పనులు నిర్వహించిన నాణ్యంగా, భవిష్యత్తులో సహితం ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా దూరదృష్టితో ఆలోచించి పనులు నిర్వహించాలని ఆదేశించారు. పట్టణ ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ మోడే గురువమ్మ సైదుబాబు యాదవ్ 9వ వార్డు కౌన్సిలర్ సీమ నరేష్ 26వ వార్డుకాంగ్రెస్ పార్టీ నాయకులు కాజా భాయ్ పెద్దలు నాగేశ్వరావు, నెమ్మది దేవమణి, లైటింగ్ ప్రసాద్ రిటైర్డ్ టీచర్ ధన మూర్తి మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్..

- స్వాతంత్ర్య సమరయోధుడు ,సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధించాలి...
- జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ
- వెంకటరత్నం బాబు..

**కోదాడ, ఏప్రిల్ 05/ ప్రజావాణి :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడలో స్వాతంత్ర్య సమర యోధుడు సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా భారత దేశ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు తది తరులు ఉన్నారు.



# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి...

- జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05** మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు బాబు జగ్జీవన్ రాయ్ చౌరస్తా , ప్రిన్స్ కార్నర్ , రైతు బజారు భువనగిరి పట్టణములోని డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డిలు జడ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లడుతూ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు అనిర్వచనీయం అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఏప్రిల్ నెల అంటే మహనీయుల మాసం అని , ప్రతి సంవత్సరం బాబు జగజ్జీవన్ రామ్ , జ్యోతి భాపూలే , అంబేద్కర్ వంటి మహ నీయుల జయంతి ఉత్సవాల జరుపుకుంటామన్నారు. దళితులకు సమాన అవకాశాలు కల్పించిన ఘనత బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేశారని , సంఘ సంస్కర్తగా , స్వాతంత్ర సమరయోధుడిగా , గొప్ప పరిపాలన దక్షుడిగా భిన్న వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. దేశానికి మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా , ఉప ప్రధానిగా సేవలు అందించిన గొప్ప మేధావి అని , నేటి తరానికి ఆదర్శనీయులని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని , ప్రత్యేకించి యువతరం , విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం , బడుగు , బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లడుతూ 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించరని , అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణలో అణ గారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. వివిధ ఎస్సీ సంఘాల నాయకులు , ప్రతినిధులు , ప్రజా ప్రతినిధులు , జిల్లా అధికారులు డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సాహితీ , మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి , వైస్ చైర్మన్ మంజుల , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ , మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు , కార్యదర్శులు , సభ్యులు , వివిధ ఎస్సీ సంఘాల నాయకులు , ప్రతి నిధులు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని సొంతపార్టీ కార్యకర్తలే గుర్తిస్తలేరు...

- ప్రజల చివాట్లపై దృష్టి మళ్లించడానికే బీఆర్ఎస్ ఆఫీస్‌లపై దాడులు.
- ఊర్లలో తుపాకి రాముడికిచ్చే విలువ సీఎం రేవంత్‌రెడ్డికి లేదు.
- మంత్రి శ్రీధర్ నాయకత్వంలోనే సీఎంను అవమానపరచారు.
- మూసీనది ప్రక్షాళన కాదు సీఎం మూతి..నోరు ప్రక్షాళన చేసుకోవాలే.
- మీట్ ద ప్రెస్‌లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.



**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 05:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సొంత పార్టీ కార్యకర్తలే గుర్తించడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా పదేండ్ల సుపరిపాలన అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆఫీస్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రెండేళ్ల పాలనలో ప్రజల్లో ప్రభుత్వ విఫలాన్ని కప్పిపుచ్చుకోవడానికి, రేవంత్‌రెడ్డిని ప్రజలు చివాట్లు పెడుతున్న విషయంపై దృష్టి మళ్లించాలనే ఆనాడు హరీష్‌రావు,మహిపాల్‌రెడ్డి, కేసీఆర్ ఆఫీస్‌లపై దాడులకు పాల్పడుతున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి సొంత పార్టీ నాయకులతో గౌరవించబడటానికి ప్రయత్నం చేయాలన్నారు. మంథనిలో ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ నాయకత్వంలో రేవంత్‌రెడ్డిని అవమానించిన తీరును ఇప్పటికీ సమాజం మర్చిపోలేదన్నారు. ఈ ప్రాంతంలో కనీసం కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని గుర్తించకపోవడం విడ్డూరమని,ముందుగా కాంగ్రెస్సోళ్లు గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనాడు ఊర్లలోకి వచ్చి మాటలు చెప్పే తుపాకి రాముడి మాటలు వింటున్నరే తప్ప రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని,ఇప్పటికి ఇచ్చిన హామీలు,గ్యారెంటీలు అమలు చేయలేదని ,రైతు బంధు, భరోసాలాంటి పథకాలను పట్టించుకోవడం లేదన్నారు. మంథనిలో స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ పనితీరు ఎంత నీచమైందో అర్థం చేసుకోవాల న్నారు. తాను ఎమ్మెల్యే క్యాంపు కట్టించి ప్రారంభించిన శిలాఫల కాలను పీకేసి పక్కన పడేశారని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. కేవలం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం,ప్రశ్నించే వారిపై కేసు పెట్టడం,హైడ్రా పేరుతో ఇండ్లను కూల్చివేయడం తప్ప చేసిందేమి లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు డబ్బులు ఇవ్వమంటే నా దగ్గర ఒక్క పైసా లేదని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు మూసీ నది ప్రక్షాళన చేస్తా ఫోర్త్ సిటి కడుతా లక్ష కోట్లు పెడుతా అంటూ గొప్ప చెప్పుతున్నాడని, ముందుగా నీ మూతీ నోరు ప్రక్షాళన చేసుకోవాలని ఆయన అన్నారు. పదేండ్లు గొప్పగా పరిపాలన చేసిన కేసీఆర్ కాంగ్రెస్సోళ్లు కండ్లు మూసుకుని ఆలోచిస్తే ఆయనే కనిపిస్తాడని,ఆయన మాటలే వినిపిస్తాయని అన్నారు. సంపాదన సృష్టించడం కాదు ధ్వంసం చేస్తుండ్లని,అన్ని వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఆయన మంత్రి వర్గం ఒక దండుపాళ్యం బ్యాచ్‌లా వ్యవహరిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

# అడవిని తోడేస్తున్న తోడేళ్లు...

- అడవి నుంచి యధేచ్చగా మట్టి అక్రమ రవాణా.
- లక్షల రూపాయల మట్టిని అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా.
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్.







**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 05** ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షల రూపాయల అడవి మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లో నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారు. అనుమతి లేకుండా అడవిలో ఎర్రమట్టి తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్టు వ్యవరిస్తున్న రెవెన్యూ అధికారులు,ప్రజాప్రతినిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. మంథని మండల పరిధిలోని ఫారెస్ట్ గాడుదుల గండి శివ్వారం, మొసల్ల అభయ్యారణ్యం సమీపంలో ఆదివారం అక్రమ మట్టి తరలింపునకు కొందరు మట్టి వ్యాపారులు ఎలాంటి అనుమతి లేకుండా వందలాది మట్టి ట్రాక్టర్ ట్రిప్పులు తరలిస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం స్పందించడం లేదు,గత కొన్ని ఆదివారల నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న విషమం అధికారుల దృష్టికి పోయిన ట్రాక్టర్ లను సీజ్ చెయ్యక పోవడం పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం అర్థమవుతుంది .రెవెన్యూ అధికారుల తీరు మాములు ముడితే చాలు ఎన్ని ట్రిప్పు లు ఎంతైనా ఎపుడైనా తరలించు కోవచ్చు అన్నట్లు వ్యవరిస్తున్నారు. రెవెన్యూ అధికారులు,ఫారెస్ట్ అధికారులు ప్రకృతి సంపదను కాపాడకుండా అడవి వైపు కన్నెత్తి చూడడటం లేదు. అడవిలో మట్టి అక్రమంగా తరలిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన ఫారెస్ట్ అధికారులు,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవరిస్తుండటం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. మట్టి అక్రమ రవాణా పై ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించాలని ఇప్పటికైనా అడవి నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి అనుమతి లేకుండా ఆదివారం అడవి నుండి మట్టిని తరలించిన ట్రాక్టర్లను జెసిబిలను గుర్తించి తరలించిన మట్టిని గుర్తించి సీజ్ చేసి అక్రమ మట్టి తరలింపుకు అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

# డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదకరం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జేపీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న
- నిరసన దీక్షకు మద్దతుగా ఇచ్చిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట ఏప్రిల్ 5 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్ష ఆదివారం 14వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీక్షా శిబిరానికి చేరుకుని నిరసనలో పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల లక్షలాది మంది ప్రజల జీవితం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపై కూర్చుంటే ప్రభుత్వానికి ఇక్కడి ప్రజల సమస్యలు స్పష్టంగా తెలుస్తాయని అన్నారుడంపింగ్ యార్డ్‌ను ఈ ప్రాంతం నుంచి ఎత్తివేయాలనే డిమాండ్‌తో ఈ నెల 7, 8 తేదీల్లో తానే దీక్షలో కూర్చుంటానని ప్రకటించారు. ఇందుకోసం మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లి పార్టీలకు అతీతంగా అందరినీ ఆహ్వానిస్తానని తెలిపారుడంపింగ్ యార్డ్ కరోనా కంటే భయంకరమైందని పేర్కొన్న ఆయన, ఈ నెల 9న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులను కోరారు. ఆ సమావేశానికి బీజేపీ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పార్టీ నాయకులతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మాజీ శాసనసభ్యులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కూడా పాల్గొనాలనిసూచించారుప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతాయని, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల చెత్తను ఇక్కడికి తరలించడం సరైంది కాదన్నారుడంపింగ్ యార్డ్‌ను పూర్తిస్థాయిలో ఎత్తివేసే వరకు ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు...

- ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి మరొకటి లేదు..
- విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే..
- విద్యారంగానికి చలసాని శేఖర్ సేవలు ప్రశంసనీయం..
- కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు..





**కోదాడ, ఏప్రిల్ 05/ ప్రజావాణి :**ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వేమూరి ఫంక్షన్ హాల్ లో అనంతగిరి మండలం వాయిల సింగారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుని గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన చలసాని శేఖర్ అభినందన సభలో ఆమె ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. విద్యారంగ అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో కృషి చేస్తానన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా శేఖర్ విద్యా రంగానికి చేసిన సేవలను ప్రశంసించారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో అన్నివేళలా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెల సీతారామయ్య, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, చిలుకూరు అనంతగిరి ఎంఈఓ లు నరసింహారెడ్డి తల్లాడ శ్రీనివాస్, బొల్లు రాంబాబు ఓరుగంటి రవి పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉన్నారు.

# ఘనంగా తొలి ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- దేశానికి విశేష సేవలు అందించారు
- వారి ఆలోచనలు దేశ అభివృద్ధికి పునాదులు అయ్యాయి
- జయంతి వేడుకల్లో పాల్గొన్న హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్





**జమ్మికుంట ఏప్రిల్ 5 (ప్రజావాణి):**దేశంలో సామాజిక న్యాయం అందరికి అందేలా కొట్లాడిన వ్యక్తి బాబు జగ్ జీవన్ రామ్ అని,దేశ రక్షణ,కార్మిక,వ్యవసాయ రంగంలో,తొలి ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం నాడు జగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం మన స్వయంపాలనలో దేశ ప్రగతిలో పాలుపంచుకున్నారనీ,వారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రగతిని కాంక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,నిర్వాహకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడేపల్లి లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- పాల్గొన్న మేడేపల్లి సర్పంచ్ చెరుకుపల్లి జగన్నాథం , వీజుఖీ జిల్లా నాయకులు బొడ్డు సంజీవరావు



**ముదిగొండ ఏప్రిల్ 5 ప్రజావాణి:**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా మేడేపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బొడ్డు సంజీవరావు ఆధ్వర్యంలో సర్పంచ్ చెరుకుపల్లి జగన్నాధం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు మాతంగి శైలజ, కొలికపొంగు మాధవరావు, మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి ,కమిటీ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లుకొలికపొంగు వీరబాబు, బొడ్డు నాగేంద్రబాబు, బొడ్డు గురవయ్య, బొడ్డు శ్రీహరి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బొడ్డు వెంకటేశ్వరరావు ఊటుకూరు సైదులు కొలకపంగు బాబు, చెరుకుపల్లి రమేష్, నరేష్, బొడ్డుసందీప్ కుమార్,బొడ్డు ప్రసాద్, చుంచు వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించాలి

- మార్క్‌ఫెడ్ ధరలకే కొనుగోలు చేయాలని డిమాండ్.



**తిరుమలాయపాలెం,ప్రజావాణి, ఏప్రిల్ 5:**మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మందుల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు.మండలంలోని తిప్పారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, 2025-26 సీజన్‌కు ప్రభుత్వం 2,400 రూపాయలు ప్రకటించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఆ ధర అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెట్‌లో దళారులు తేమ శాతం పేరుతో మొక్కజొన్నను క్వింటాల్‌కు 1,600 నుంచి 1,800 రూపాయలు కే కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల రైతులు ప్రతి క్వింటాల్‌కు 600 నుంచి 800 రూపాయలు వరకు నష్టపోతున్నారని తెలిపారు.మార్కెట్ యార్డుల్లో కొనుగోలుదారులు సిండికేట్‌గా మారి ధరలను నియంత్రిస్తున్నారని ఆరోపించారు. పంట కోత తర్వాత 15--20 రోజులు గడిచినా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు.నిల్వ సదుపాయాలు లేకపోవడంతో, వర్షాలకు పంట నష్టపోతుందనే భయంతో రైతులు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మండల కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మార్క్‌ఫెడ్ ధరలకే రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోలే పొంగు నాగయ్య, పార్టీ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, బ్రహ్మాచారి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పట్టాభి, పేరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుడికి రోడ్డు వేయించండి.





**మంథని. మన ప్రజావాణి.** మంథని మండలంలోని గుంజపడుగు సిరిపురం చిల్లపల్లి గ్రామాల మధ్య ఉన్న శ్రీ శ్రీ శ్రీ మిట్ట మల్లికార్జున స్వామి దేవాలయం స్థాపించి 30 సంవత్సరాలు అవుతుంది అప్పటినుండి ఇప్పటివరకు సరైన రోడ్డు లేక గుడికి కనీస సౌకర్యాలు లేక చుట్టూ కాంపౌండ్ లేక ముఖ్యంగా గుడికి భక్తులు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక రోడ్డు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా వృద్ధులు మహిళలు గుడికి వెళ్లడం కష్టంగా ఉంది వర్షాకాలం వస్తే చాలు చాలా బురదతో రోడ్డు నిండి ఉంటుంది దాతలు ఎవరైనా ముందుకు వచ్చి రోడ్డు వేపిచ్చి గుడి చుట్టూ కాంపౌండ్ కట్టిస్తే బాగుంటుంది అని భక్తులు అంటున్నారు పండగలు వస్తే చాలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చి ఒక పెద్ద జాతరల జరుగుతుంది కాబట్టి దాతలు ముందుకు వచ్చి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్.





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 05:**స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ జగ్జీవన్‌రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఆయన సేవలను స్మరించుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ,బాబు జగ్జీవన్‌రామ్ గారు 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక పేద కుటుంబంలో జన్మించి,అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవులను అధిష్టించిన మహనీయుడని కొనియాడారు.చిన్నతనం నుంచే సమాజంలో ఉన్న కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఆయన,విద్యనే ఆయుధంగా చేసుకుని అన్యాయాలపై పోరాడారని పేర్కొన్నారు.స్వతంత్ర భారత తొలి క్యాబినెట్‌లో అతిపిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగ్జీవన్ రామ్,కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను అమలు చేసినట్లు ఎస్పీ వివరించారు.బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక తెరిచిన పాఠశాల వంటిదని,సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎస్పీ అన్నారు.చివరగా“ఆయన ఆశయాలకు అనుగుణంగా సమానత్వం,సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత”అని ఎస్పీ పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి,దేశ సమగ్రతకు కృషి చేయడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ,మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ వీరేష్,ఆర్ఐలు నాగరాజు,శ్రీశైలం,ఆర్ఎస్ఐలు,ఇతర పోలీస్ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత ఉప ప్రధాని విజనరీ నాయకుడు బాబు జగజ్జీవన్ రావు 119వ జన్మదిన వేడుకలు

- జమ్మికుంటపట్టణనడిఒడ్డునగాంధీబాపూజీ కొత్తపల్లిలో జగజ్జీవన్ బాబుజీ విగ్రహం ఏర్పాటు చేయాలి
- బాబుజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినవార్డు కౌన్సిలర్ బత్తుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో



**జమ్మికుంట ఏప్రిల్ 5 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపాలిటీ కొత్తపల్లి ఇల్లందకుంట క్రాస్ రోడ్డులో డాబాబు జగజ్జీవన్ రావు 119వ జన్మదిన వేడుకలు 17వ వార్డు కౌన్సిలర్ బత్తుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబుజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దూడపాక శ్రీనివాస్ అడ్వకేట్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుసంఘ సంస్కర్త భారత ఉప ప్రధానివిజనరీ నాయకుని ఆలోచన విధానాన్ని కొనియాడారు. 1971 లో ఇండియ పాకిస్థాను యుద్ధం జరిగిన సందర్భంలో జగ్జీవన్ రావు కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా పాకిస్థాను ఓడించి బంగ్లాదేశ్ కు స్వాతంత్రం దేశం గా విముక్తి కలిగించి సహకారం అందించిన నాయకుడు అని కొనియాడారు. నేడు మనం గౌరవంగా నివసిస్తున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లును 2014 లో లోక్ సభలో ఆయన కూతురు మీరా కుమార్ అని గుర్తుచేశారు యావత్ తెలంగాణ ప్రజలు వారికి రుణపడి ఉండాలని తెలియజేశారుజమ్మికుంట పట్టణ నడిఒడ్డునగాంధీబాపూజీజమ్మికుంట ఇవతల కొత్తపల్లిలో జగజ్జీవన్ బాబుజీ విగ్రహం ఏర్పాటు చేసి భారత రక్షణ శాఖ మంత్రి గా ఉప ప్రధానిగా వారు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలిసేలా ఉండేందుకు కృషిచేయాలని ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో సాదిక్,వేముల రమేష్,హుస్సేన్.మొగిలి అబ్దుల్లా తదితరులు ఉన్నారు

# గూడెంలో ఈస్టర్ పండగ వేడుకలు

**ముస్తాబాద్ /ప్రజావాణి :**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ... యేసుక్రీస్తు లోకమంతటి పాపాన్ని మోసి, దాని ఫలితంగా మరణించి సమాధి చేయబడి తిరిగి లేచిన మహిమగల దేవుడని పేర్కొన్నారు.యేసుప్రభువును మరణం బంధించలేదని, ఆయన పునరుత్థానం విశ్వాసులకు ఆశాజ్యోతి అని తెలిపారు.ప్రేమ, శాంతి, సమాధానం సమస్త మానవాళికి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువత, సండే స్కూల్ పిల్లలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి గీతాలు, ప్రార్థనలతో ఆనందంగా ఈస్టర్ వేడుకలను జరుపుకున్నారు.అలాగే గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## తండ్రిని గొడ్డలితో నరికి చంపిన కొడుకులు

- అక్రమ సంబంధమే కారణం
- పరారీలో ఉన్న నిందితులు
- కేసు నమోదు చేసి గాలిస్తున్న పోలీసులు



**రేగొండ:** అక్రమ సంబంధం కారణంగా జరిగిన హత్య కేసు మండల వ్యాప్తంగా చర్చనీయంగా మారింది. మండలంలోని రేపాక గ్రామంలో అక్రమ సంబంధం కారణంగా జరిగిన హత్య కేసులో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ సిహెచ్. కరుణాకర్ రావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం “రేపాక గ్రామానికి చెందిన కుర్రె చేరాలు (55),అదే గ్రామానికి చెందిన ఒక మహిళతో గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయం కుటుంబంలో వివాదాలకు దారితీసింది. ఈ నేపథ్యంలో మృతుని కుమారులు కుర్రె రామ్, కుర్రె లక్ష్మణ్ ఈ విషయంపై తీవ్ర ఆగ్రహంతో శనివావం అర్ధ రాత్రి సుమారు 01:20 గంటల సమయంలో హైదరాబాద్ నుండి గ్రామానికి వచ్చి, మహిళ ఇంటి వద్దకు వెళ్లి తలుపులు బలవంతంగా తెరచి లోపలికి ప్రవేశించారు. ఇంటిలో మహిళతో కలిసి ఉన్న చేరాలను చూసి ఆగ్రహానికి గురయ్యారు. కుర్రె రామ్ మృతుడు చేరాలను పట్టుకోగా, కుర్రె లక్ష్మణ్ తనతో తీసుకొచ్చిన గొడ్డలితో తలపై తీవ్రంగా దాడి చేయడంతో చేరాలు తీవ్రంగా గాయపడ్డాడు. అడ్డుకోవడానికి వచ్చిన మహిళపై కూడా దాడి చేసి ఆమె మెడలో ఉన్న

## హెచ్ పి వి వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ

- అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తమ్మన వేణి అంజి యాదవ్ ఆధ్వర్యంలో



**జమ్మికుంట ఏప్రిల్ 5 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కాలేజ్ మైదానంలో 14 ఏళ్లు నిండిన బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల వారికీ గర్భశాయ క్యాన్సర్ రాకుండా ఉంటుందానారు ఆదివారం రోజున అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తమ్మన వేణి అంజి యాదవ్ ఆధ్వర్యంలో హెచ్ పి వి వాక్సిన్ ఉపయోగం తెలుపుతూ రూపొందించిన పోస్టర్ ను నేడు జమ్మికుంట అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది ఇందులో పాల్గొన్న వారు సాదిక్ పాషా లల్లు కోలుగురి సాయి చందు నిల గణేష్ చెరుకు రాకేష్ గన్ను సాయి చరణ్ రాము పాలవేణి గణేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది

## జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలి

- ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించాలి
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 05:** ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించి వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,రైతు సంఘం జిల్లా నాయకులు ర్ మహిపాల్ పిలుపునిచ్చారుఆదివారం న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో బిజెర్ సర్కిల్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి వికారాబాద్ కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఉప్పలి మల్కయ్య,ర్.మహిపాల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు కొరకు ప్రభుత్వం చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు హర్షవర్ధన్,అవినాష్, స్టాలిన్,మాణిక్యం,అశోక్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండలో భక్తుల రద్దీ పెరుగుదల





**మన ప్రజావాణి అన్నమయ్య జిల్లా:** ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం లో ఆదివారం భక్తుల రద్దీ భారీగా పెరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పదో తరగతి పరీక్షలు ముగియడంతో యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. తెల్లవారుజాము నుంచే కొండ మార్గమంతా భక్తులతో నిండిపోయి, ఆలయ ప్రాంగణం భక్త జనసంద్రమైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్లు కిటకిటలాడగా, భక్తులు గంటల తరబడి వేచి ఉండి అమ్మవారి దర్శనం పొందారు. భక్తుల రద్దీ కారణంగా కొండపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ నిలిచిపోయిన పరిస్థితులు చోటుచేసుకున్నాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను అధికారులు చేపట్టారు. కొండ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ప్రత్యేక శోభను సంతరించుకుంది. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో మంచినీటి వసతి, పెద్ద భోగం, చిన్న భోగం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఏర్పాట్లను ఈవో, ఉప కమిషనర్ జె. ఏకంబరం మరియు ఆలయ అధికార సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## బొడ్డపాడు నుంచి గరుడ భద్ర రోడ్డు పై ప్రయాణము ప్రమాదమే .?.

- లక్షలు ఖర్చు చేసి తారు రోడ్డు వేసారు..
- రోడ్డుకు ఇరు వైపుల కంకర్ వేయకుండా ఇసుక వేసారు.
- బస్సులు వచ్చే టప్పుడు రోడ్డు దిగితే ఇసుకలో ద్వచక్ర వాహనాలు ఇరుక్కు పోతున్నాయి ..
- ఆర్ అండ్ బి అధికారులు జోక్యం చేసుకోరా ?

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని పలాస మండలం బొడ్డపాడు నుంచి గరుడ భద్ర వరకు వేసిన కొత్త తారు రోడ్డు పై ప్రయాణము ప్రమాదంగా మారింది. కొత్త రోడ్డు మీద ప్రయాణము మాకు ఎంతో సంతోషంగా ఉంది అని పలువురు అభిప్రాయాలు చెబుతున్నారు..అయితే రోడ్డుకు ఇరువైపుల ఉన్న బిర్మలు కు గట్టి మట్టి అంటే కంకర్ వేయాల్సి ఉండగా ఇసుక మట్టిని వేసారు దీంతో బొడ్డపాడు నుంచి గరుడ భద్ర రోడ్డు మీద ప్రయాణము చేయడం ప్రమాదము ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండు కిలోమీటర్లు దూరము ఉన్న తారు రోడ్డు కు ఇరువైపులా కంకర్ వేయకుండా ఇసుక మట్టి వేసి మామా అని పించారని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.. ఇప్పటి కైన అధికారులు జోక్యం చేసుకొని





రోజుకు ఇరువైపుల గట్టి మట్టి అంటే కంకర్ వేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

## బాధితులకు అండగా ఎమ్మెల్యే శిరీష దేవి: సొంత నిధులతో వృద్ధురాలి ఇంటి పునర్నిర్మాణం

**రంపచోడవరం ప్రజావాణి ప్రతినిధి ఏప్రిల్ 5 :** నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానని” ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ప్రకృతి వైపరీత్యంతో సర్వం కోల్పోయిన ఓ నిరుపేద వృద్ధురాలికి అండగా నిలిచి, సొంత నిధులతో ఆమె ఇంటిని పునర్నిర్మించి మానవత్వాన్ని ప్రదర్శించారు. అకస్మాత్తుగా కురిసిన వడగళ్ల వాన.. ఎగిరిపోయిన పైకప్పు గత శుక్రవారం (తేదీ: 03/04/2026) గుర్తేడు మండలంలో అకస్మాత్తుగా కురిసిన భారీ వడగళ్ల వాన, ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఈ గాలుల ధాటికి గోరకనూరు గ్రామానికి చెందిన కిలో గంగాయి (55) అనే నిరుపేద వృద్ధురాలి ఇంటి పైకప్పు ఎగిరిపోయింది. వర్షపు నీరు ఇంట్లోకి చేరడంతో నిల్వ ఉంచుకున్న 10 బస్తాల ధాన్యం, 6 బస్తాల గొచ్చ కందులు, బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులన్నీ తడిసి పూర్తిగా పాడైపోయాయి. ఉన్న ఒక్క ఆసరా కూడా కోల్పోవడంతో ఆ వృద్ధురాలు దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీరుగా విలపించింది. విషయం తెలుసుకున్న గుర్తేడు మాజీ సర్పంచ్ గొర్లె దుష్యంతుడు మరియు పార్టీ కార్యకర్తలు బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వెంటనే వారు ఫోన్ ద్వారా జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లారు.



వృద్ధురాలి పరిస్థితి విని చలించిపోయిన ఎమ్మెల్యే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. నా నియోజకవర్గ ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే చూస్తూ ఊరుకోలేను” అని పేర్కొంటూ, తన



సొంత నిధులతో ఇంటి పునర్నిర్మాణానికి కావాల్సిన పైకప్పు రేకులను రంపచోడవరం నుండి తక్షణమే గుర్తేడుకు పంపించారు.?ఎమ్మెల్యే పంపిన సామాగ్రితో మాజీ సర్పంచ్ దుష్యంతుడు మరియు కార్యకర్తలు దగ్గరుండి వృద్ధురాలికి ఇంటిని నిర్మించి ఇచ్చారు. అండగా నిలిచిన ఎమ్మెల్యే శిరీష దేవికి బాధితురాలు కిలో గంగాయి చేతులెత్తి మొక్కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు మండల నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఎమ్మెల్యే ఎప్పుడూ ముందుంటారని ప్రశంసించారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ...

- షాబాద్- నాగర్ గూడ లో జయంతి వేడుకలు

**షాబాద్, //ఏప్రిల్ 05( ప్రజావాణి):** షాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని,సంఘ సంస్కర్త, బహుజన నాయకుడు డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడు,కార్మికుల హక్కుల కోసం, రైతుల సంక్షేమం కోసం, దేశ ఆర్థికాభివృద్ధి కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన గొప్ప నాయకుడు, తొలి దళిత ఉప ప్రధాని,ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ







గ్రామాల సర్పంచ్ లు గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య ,దండు రాహుల్ ,బండ మహేందర్ గౌడ్, గడ్డం చంద్రయ్య, రాపోల్ నర్సింలు, ఆంధ్రప్రభ రిపోర్టర్ రమేష్, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్,శేఖర్ షాబాద్ నగర్ కూడా యూజర్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదము లో కాశీబుగ్గ లోని బస్ స్టాండ్ ?

- ప్రయాణికులుతో రద్దీగా ఉండే బస్టాండ్ సమస్యల్లో ఉంది
- చిన్న వాన వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు..
- వర్షమునీరు స్లాబ్ నుంచి వాన నీరు జారుతుంది..
- పాలకులు మారినా పాత బస్టాండ్ కు మేలు చేసే కార్యక్రమం చేయడము లేదు..





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం కాశీబుగ్గ లోని ఓల్డ్ బస్ స్టాండ్ ప్రమాదంలో ఉంది. దీంతో ఇక్కడ కు వచ్చినా ప్రయాణికులు పలు అవస్తలు పడుతున్నారు. రెండు దశాబ్దాల కిందట నిర్మించిన పాత బస్టాండు ప్రస్తుతం శిధిలావస్థకు చేరి ప్రమాదము పొంచి ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పలాస లోని ఆర్టీసీ బస్ట్ స్టాండ్ కు ప్రయాణికులు రద్దీ ఎక్కువగా లేదు..ప్రయాణికులు ఎక్కువ శాతం కాశీబుగ్గ లోని పాత బస్టాండ్ లో నే ప్రయాణీకులం రద్దీ ఎక్కువగా ఉంది..అదికంగా ప్రైవేటు బస్సులు కాశీబుగ్గ బస్



స్టాండ్ నుంచి ప్రయాణాలు చేస్తుంటారు. అంతే కాకుండా సర్కారు బస్సులు కూడా ఇక్కడ నుంచి ప్రయాణికులను తీసుకెళు తుంటారు.. ఎంతో పేరు తెచ్చుకున్న కాశీబుగ్గ లోని పాత బస్టాండ్ ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకుంది.

ఆదివారం సాయంకాలము చిన్న పాటి వర్షం వల్ల ప్రయాణికులు నిలబడి ఉండడము తప్ప చేసేది ఏమీలేక నిలబడి ఉండడము తమకు ఇబ్బందిగా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ప్రజా ప్రతినిధులు , అధికారులు జోక్యం చేసుకొని కాశీబుగ్గ ఓల్డ్ బస్టాండ్ కు మంచి చేసేందుకు ముందుకు రావాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# ఇల్లంతకుంట అపర భద్రాద్రి రాములవారిని దర్శించుకున్న

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ నర్సింహారెడ్డి
- దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు







**జమ్మికుంట ఏప్రిల్ 5 (ప్రజావాణి):**అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దర్శించుకున్నారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ నర్సింహారెడ్డి ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పూర్ణకుంభమేళ తాళాలతో స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సన్మానం చేసి దేవుని చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వ కాలము నుండి పేరు ప్రఖ్యాతలు పొందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ నర్సింహారెడ్డి ధర్మకర్తలు పరమేష్ కిరణ్, రాజేందర్, గోపాల్, కిషన్,శ్రీనివాస్, మల్లేష్,రామ్ రెడ్డి నగేష్ మాజీ ఎంపిటిసి రామ్ స్వరన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ కిరణ్,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్,అభి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గసముద్రం పంచాయతీలో గువ్వల రమేష్ రెడ్డి పర్యటన





**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 5**చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) ఆదివారం దుర్గసముద్రం పంచాయతీ పరిధిలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముస్లిం సోదరులు సయ్యద్ ఖాన్ (యర్రబాబు) కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం దుర్గసముద్రం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వెంకటరమణ ఇటీవల అనారోగ్యానికి గురవడంతో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గువ్వల రమేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గిరిరాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, హమీద్ ఖాన్, ఎస్ఎండీ ఘని, హైదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి యత్నం

- చేనేత చౌక్‌లో బి ఆర్ఎస్ నిరసన.
- ప్రజాస్వామ్యంపై దాడి కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం.



**రాజన్న సిరిసిల్ల /ప్రజవాణి :**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడి యత్నం జరగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బిఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవి గౌడ్ విమర్శించారు. ఈ ఘటనకు నిరసనగా ఆదివారం చేనేత చౌక్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై జరుగుతున్న దాడులు కాంగ్రెస్ పార్టీ అసలు స్వభావాన్ని బయటపెడుతున్నాయన్నారని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులకు దిగడం సరైన విధానం కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అశాంతి వాతావరణం నెలకొంటోందని విమర్శించారు.దాడి యత్నానికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్.కె. అప్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, లింగంపల్లి ప్రశాంత్, పవన్, హరీష్, శ్రీను, రమేష్, సాయి, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్ గ్రామంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...



**షాబాద్,// ఏప్రిల్ 05( ప్రజావాణి )**పోతుగల్ గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పామెన నర్సింలు పాల్గొని పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బహుజన సమాజం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడి అన్నారు.ఈ కార్యక్రమంలో యువతరం యువజన సంఘం అధ్యక్షుడు ముక్కిడి రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల భాస్కర్ పాల్గొన్నారు. అలాగే గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ కేతావత్ రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ నేరెట్ల సావిత్రి,నేరెట్ల పామేనా రాజు,పీరంపల్లి యాదయ్య,గుట్టల కృష్ణయ్య, చేదురుపల్లి రామస్వామి,మోర పెంటయ్య, నర్సింలు పాల్గొన్నారు.అదేవిధంగా యువజన సంఘం సభ్యులు మహేందర్, రాజు, రవి శేఖర్, రోహిత్, మదు, సుమంత్ పోతగల్ గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..

# ఏ ఎస్ డి ఎస్ ఆధ్వర్యంలో కూనవరం మండలం పెద్దపోలిపాక చిన్న పోలిపాక గుండువారి గూడెం గ్రామాల్లో శ్రమదానం





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్. 5:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలో ఏఎస్ డి ఎస్ ఆధ్వర్యంలో కూనవరం మండలం పెద్దపోలి పాక ,చిన్నపోలిపాక, గుండు వారి గూడెం గ్రామంలో గ్రామస్తులు అందరూ కలిసిడి శ్రమదానంతో బోరింగ్ ల వద్ద ఇంకుడు గుంతలు తవ్వించటం జరిగింది. గుండువారిగూడెంలో మూడు ఇంకుడు గుంతలు పెద్దపోలిపాకలో రెండు ఇంకుడు గుంతలు ఒక డ్రైనేజీ ,చిన్న పోలిపాకలో మూడు ఇంకుడు గుంతలు తవ్వడం జరిగింది, అందుకుగాను చిన్నపోలిపాక 145పెద్దపోలిపాక 64 గుండువారి గూడెం లో 65 కిట్స్ డిస్ట్రిబ్యూషన్ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు గారు మాట్లాడుతూ ఇంకుడు గుంతలు అవడం వల్ల భూగర్భ జలాలు అంతరించిపోకుండా నీరు తిరిగి ఫిల్టర్ అవకాశం ఉంటుంది కాబట్టి దీన్ని ప్రతి గ్రామంలో ఈ గ్రామస్తులందరూ ఇంకుడు గుంతలు తవ్వుకోవటం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పటం జరిగింది, అదేవిధంగా బోరింగ్ దగ్గర నీరు నిలవ ఉండటం వలనదోమలు గుడ్లు పెట్టి డెంగు కలరా మలేరియా వ్యాధి లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అందరూ తప్పకుండా ఆరోగ్యంగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో శ్రమ దానం లో పాల్గొన్న వారికి-నాబార్డు సమస్త వారు కిట్స్ (బట్టలు) పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సునీల్ కుమార్, వార్డు సభ్యులు దేగల శ్రీహరి,వరలక్ష్మి,నాబార్డు ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ రవి నేరుపటి పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు







**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 05:**వికారాబాద్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,జిల్లా కలెక్టర్ దీపక్ తివారి,ఎస్పీ స్నేహ మెహ్రా, మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య పాల్గొని,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు,అధికారులు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు మరియు కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

# బాబు జగ్జీవన్ రామ్ సమతా సమానత్వానికి ప్రతీక

- జిల్లా విద్యాధికారి కె. రాము నాయక్



**రాయికల్:ఏప్రిల్ 05 (ప్రజావాణి):**బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఆదివారం జగిత్యాల మౌంట్ కార్మెల్ స్కూల్ పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ భారత దేశ సామాజిక న్యాయ చరిత్రలో అజరామరుడైన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రేరణాత్మకమైనదని, సమతా, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా,కేంద్ర మంత్రిగా ఆయన దేశ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని,ముఖ్యంగా అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.అలాగే విద్యార్థులు,యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వ భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతీ విద్యార్థి సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా విద్యశాఖాధికారి కె.రాము నాయక్ ను రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్ర ప్రసాద్,రాష్ట్ర బాధ్యులు వంగపల్లి సంపత్ కుమార్ లు శాలువాతో ఘనంగా సత్కరించి బాబుజగ్జీవన్ రామ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా విద్యాధికారి బాబుజగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చుతున్న అభ్యుదయ జగ్జీవన్ రామ్ అని ఆర్.యు.పి.పి కొనియాడారు.ఈ కార్యక్రమంలో వసంతరావు, సయీద్ పాషా,మహమూద్,గణేష్, ఖదీర్,కవిత,జ్యోతిరాణి, శ్రీనివాస్,జలేందర్,శ్రీనివాస స్వామి,శ్రీధర్, చారీ, రాజేంద్రప్రసాద్, సోదర సంఘాల నాయకులు, మూల్యాంకన సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గండి పోశమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు





**ప్రజావాణి ప్రతి నిధి దేవీపట్నం, ఏప్రిల్ 05:**పోలవరం జిల్లా దేవీపట్నం మండలం గోందురు గ్రామంలో గోదావరి నది తీరాన వెలసిన మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సెలవు దినం కావడంతో తెల్లవారుజాము నుండే భక్తుల తాకిడి పెరిగింది.సుమారు 1,500 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆలయానికి సుమారు 20 వేల రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.గోదావరి నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో వెలసిన ఈ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# పలాస లో ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజుల వసూళ్లు?

- పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు కొనాలన్న నిబంధన పెట్టారు.
- ఫీజుల భారం మోయలేక ఉక్కిరి బిక్కిరవుతున్న తల్లిదండ్రులు..
- ఎక్కడా అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు










**పలాస ప్రజావాణి ప్రతినిధి** సర్కారు పాఠశాలల్లో విద్యార్థులకు అనుకున్న విదంగా విద్య అందిస్తామణి ఆచరణలో సరైన విద్యను అందించడం అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..దీంతో విద్యార్థులు తల్లి తల్లిదండ్రులు చేసేది లేక ప్రైవేట్ స్కూల్, కాలేజీల్లో విద్యార్థులను చేరుస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ఫీజులు భారీ స్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇక్కడ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు. నామమాత్రంగా తనిఖీ చేస్తూ వదిలేస్తున్నారు. గుర్తింపు లేని పాఠశాలలపైనా చర్యలు చేపట్టడం లేదు. నిబంధనలు అమలు చేయని పాఠశాలలకు నోటీసులు కూడా ఇవ్వరూ అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. కార్పొరేట్, ఈ ప్రైవేట్ విద్యాసంస్థలల్లో వేల వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలల్లో కరొనా సమయంలో ఆన్‌లైన్ పేరిట కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహించి భారీగా ఫీజులు వసూలు చేశారు. విద్యార్థులకు నామమాత్రం తరగతులను నిర్వహించి మొత్తం ఫీజును తీసుకున్నారు. కాగా, ప్రస్తుత విద్యాసంత్సరం మొదటినుంచే భారీగా ఫీజులను పెంచారు. కార్పొరేట్ పాఠశాల ల్లో ఐఐటీ ఇతర ఫౌండేషన్‌ల పేరిట తరగతులు నిర్వహిస్తున్నా మని చెప్పి సంవత్సరానికి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. రూ.20 వేల నుంచి రూ.60 వేల వరకు సంస్థలను బట్టి ఫీజులను వసూలు చేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఫీజులు తగ్గించాలని విద్యార్థులు తల్లి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సి యస్ ఐ చర్చి లో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు.



**ప్రజావాణి శాయంపేట ఽ:**మండల కేంద్రంలోని సి యస్ ఐ చర్చి లో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కాట్రపల్లి మిషనరీ ఇంచార్జ్ రెవరెండ్ జూన్ చెరియన్ అయ్యగారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో మరణాన్ని జయించి తిరిగి లేచినది ఒక యేసు క్రీస్తు మాత్రమేనని,ఆ రోజునే ప్రజలందరూ ఈస్టర్ పండుగ గా జరుపుకుంటారని తెలియజేశారు. స్థానిక సంఘ కాపరి అనిల్ కుమార్ మాట్లాడుతూ యేసు క్రీస్తు యొక్క పునరుద్ధానము సర్వమానవాళి రక్షణను వారి యొక్క నిరీక్షణకు ఒక గొప్ప పునాదిగా బోధించారు. ఈ వేడుకల్లో సంఘ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయి

- అట్టడుగు, అణగారిన వర్గాల వారికి ఎంతో సేవ చేశారు
- దేశానికి ఉపయోగపడే అనేక చట్టాలు తీసుకొచ్చారు
- జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు








**(సూర్యాపేట ఏప్రిల్ 05 ప్రజావాణి న్యూస్):** డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండు వద్ద ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బస్టాండ్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి సభా వేదికపై ఏర్పాటుచేసిన ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని బాబు జగ్జీవన్ రామ్ విద్య అభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, వివక్షత నుండి పోరాట ప్రతిమ మొదలు పెట్టారని, మదన మోహన మాలవ్య బెనారస్ యూనివర్సిటీలో ఇంటర్మీడియట్, బెంగాల్లో డిగ్రీ చదివారని మొదట స్వాతంత్ర ఉద్యమం బెంగాల్ నుండి ప్రారంభమైనదని, బాబు జగ్జీవన్ రామ్ బెంగాల్ లో చదువుకోవడం వలన అక్కడి ఉద్యమాలలో దళితులను, అన్నగారిన అట్టడుగు వర్గాల వారిని ఏకం చేసి అనేక ఉద్యమాలలో పాల్గొని వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని, 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్లో అనేక కీలకమైన పదవులు కార్మిక, వ్యవసాయ, రైల్వే, రక్షణ శాఖలు అనుభవించి ఆ పదవులకు వన్నె తీసుకొచ్చారని కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేశారని, ఇండోపాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ అట్టి యుద్ధాన్ని పటిష్టంగా ఎదుర్కొన్నారని, సమాజంలో అట్టడుగు బలహీన వర్గాల వ్యత్యాసం ఉండకూడదని, సమ సమాజ స్థాపన జరగాలని, అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వారి యొక్క ఆశయాలను, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అయన అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మొదటిసారి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని జగ్జీవన్ రామ్ చాలా గొప్ప వ్యక్తి అని, సుదీర్ఘకాలం బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని, దళితుల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేశారని,సుదీర్ఘకాలం మంత్రి పదవిలో పనిచేసి కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చారని అన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహనీయులని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని 50 సంవత్సరాలు ప్రజా జీవితంలో ఉండి స్వప్రయోజనాల కోసం పదవులు అనుభవించలేదని, దేశానికి సేవ చేసిన గొప్ప మహనీయుడని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గం నుండి పదవులు మొదలుకొని తన జీవిత చర్మాంకం వరకు కూడ దేశానికి సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వినారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, తాసిల్దార్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, నెమ్మది బిక్షం, నెమ్మది వెంకటేశ్వర్లు, చల్లమాల నరసింహారావు, డాక్టర్ రామ్మూర్తి, టిఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంట్ జానీ మియా, సెక్రటరీ దున్న శ్యామ్, గోపి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 5** దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చౌడేపల్లి స్థానిక బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ చిన్న రెడ్డప్ప హాజరై నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో నియోజకవర్గ ఎంఆర్పీఎస్ నాయకుడు నరసింహులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పార్లమెంటులో ఆమోదింపజేయడంలో జగజీవన్ రామ్ చేసిన కృషి అపారమని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. అంబేద్కర్, జగజీవన్ రామ్ సిద్ధాంతాలను కొనసాగించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నియోజకవర్గ, మండల నాయకులు గోవిందయ్య, సుబ్రహ్మణ్యం, మల్లికార్జున, రెడ్డప్ప, నాగరాజు, నరసింహులు, ఎస్. రెడ్డప్పతో పాటు వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ నాయకులు బ్యాంకు రెడ్డప్ప, శేషాద్రి, బస్టాండ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి



**రాయికల్: ఏప్రిల్ 05 (ప్రజావాణి):** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్,మండల పంచాయతీ అధికారి సుష్మ, సర్పంచులు చంద్రశేఖర్,ప్రసాద్,అంజయ్య,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,మాజీ సింగిల్విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గన్నె రాజారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్,నిమ్మల శేఖర్ రెడ్డి,మహేందర్ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**రాయికల్:ఏప్రిల్ 05(ప్రజావాణి) :** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు జగ్జీవన్ రామ్ గారి జీవిత విశేషాలను,దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో బాబు జగ్జీవన్ రామ్ గారి 119 వ జయంతి వేడుకలు



**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో ఈరోజు దేశ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు సామాజిక న్యాయానికి ప్రతీక అయిన బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయంలో ఒక విశిష్టత స్థానం సంపాదించి పేదలు దళితులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారు ఆయన ఆలోచనలు సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయి ప్రజలందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సంకల్పిద్దాం సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిద్దాం. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన లింగయ్య ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్ రాజు సతీష్ చరణ్ అంకిత్ విద్యార్థులు పాల్గొన్నారు

## దళిత బాంధవుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్

- నున్నా రవికుమార్



**నే లకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్.5:** ప్రముఖ స్వతంత్ర సమరయోధులు దళిత బాంధవుడు సమతా వాది సంఘసంస్కర్త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలం రావి గూడెం గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ పాల్గొని ఈ సందర్భంగా వారిని స్మరిస్తూ వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొండా హర్ష, బీజేవైఎం మండల అధ్యక్షుడు తంగెళ్ల సతీష్, సీనియర్ నాయకులు కాలింగ్ వెంకటేశ్వర్లు పోతనబోయిన శేషగిరి, గోపి సూరేపల్లి ప్రసాద్ ప్రసాదు మరికొందరు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు



**(గరిడేపల్లి ఏప్రిల్ 05 ప్రజావాణి న్యూస్ ):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిషత్ డవలప్ మెంట్ కార్యాలయంలో ఆదివారం రోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 119 వ జయంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 119 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి ఫోటోకి ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ మల్లికార్జున రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, టైపిస్ట్ పిచ్చయ్య, ఆఫీస్ సబార్డినేటర్ దుర్గయ్య మొదలైన వారు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం. ఈ సందర్భంగా సూపర్డెంట్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ తొలి ప్రధానమంత్రిగా పనిచేసిన గొప్ప మహానీయులు అని అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలతోపాటు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడిన ఓసి ఓబీసీలలో అన్ని వర్గాల ప్రజలందరికీ న్యాయం జరగాలని అలుపెరుగని పోరాటం చేశారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏపీఓ రాయికింది సురేష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక వెనుకబడిన దళిత కుటుంబంలో పుట్టి తాను చిన్ననాటి నుండి ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఉన్నతమైన చదువులు పూర్తిచేసి భారతదేశ తొలి ఉప ప్రధానిగా భారతదేశంలో ఉన్న సమస్త ప్రజలందరికీ న్యాయం కోసం తన రాజకీయ ప్రవేశాన్ని చేశారని అటువంటి మహోన్నతమైన వ్యక్తిని నేడు స్మరించుకోవడం చాలా గొప్ప విషయమని నేడు ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సూపర్డెంట్ మల్లికార్జున రెడ్డి, టైపిస్ట్ పిచ్చయ్య, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ,108 సిబ్బంది పంగ ముత్తయ్య, ఆఫీస్ సబార్డినేటర్స్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రక్షణ శాఖ మంత్రిగా గాని, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా, ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయనని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. సామాజిక మార్పు కోసం అవిరళ కృషి, దేశంలో సామాజిక సమానత్వం, మార్పు కోసం జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ భవిష్యత్తుకు ఆయనో దిక్సూచిలా నిలిచారని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత పేదరికం, వెనుకబాటుతనం నుంచి వచ్చినప్పటికీ, తన కృషితో దేశంలోనే అత్యున్నత స్థానాలకు ఎదిగారని, అధికారాన్ని అనుభవించడానికి కాకుండా, దేశ ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక పాఠమని, ఆయనది నిరంతరం ప్రగతిశీలమైన పంథా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం జీవితం ద్వారా చెప్పడం కంటే, చేతల ద్వారానే సందేశం ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. పార్లమెంటేరియన్ గా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతి గా విశిష్ట సేవలు అందించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా పని చేయాలని, ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అంబెడ్కర్ భవన్ లో జరిగిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని, డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. వారు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని, తెచ్చిన సంస్కరణలను గుర్తు చేశారు. వారు చూపిన మార్గంలో నడిచి, వారి ఆశయ సాధన కు కృషిచేయడమే, వారికిచ్చే నివాళి అని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎస్సి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్లు కామా ప్రభాకర్, మారేపల్లి వెంకట నారాయణ, అధ్యక్షులు పేర్ల మధు, సంతేటి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు జమ్మి వీరబాయి, పడిశాల వెంకన్న, లింగాల రవికుమార్, బచ్చలికూర వెంకటేశ్వర్లు, దాస్ మహరాజ్, తూరుగంటి రాజయ్య, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీ మేసా ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయ సంఘ నాయకులు కట్టా శేఖర్, షేక్ రంజాన్, వెంకటరమణ, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# సమాజంలో అణగారిన వర్గాల వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి మహానాయకుడు జగ్జీవన్ రామ్

- మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్
- ఘనంగా బోడుప్పల్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మేడిపల్లి ఏప్రిల్ 05( మన ప్రజావాణి)** భారతదేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహానాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ అన్నారు.ఈ మేరకు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో అంబేద్కర్ చౌరస్తాలో గరుగు యాకయ్య ఆధ్వర్యంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టి న్యాయ శాస్త్ర పట్టా తీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేరి అంచెలంచెలుగా ఎదిగి పార్టీకి ఏఐసిసి సభ్యునిగా కేంద్రంలో





మంత్రి వర్గంలో ఎనిమిది పోర్టు పోలియో శాఖల మంత్రి పదవులు చేశారని పేర్కొన్నారు.సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత చిరస్థాయిగా నిలిచిన రాజకీయాల్లో మహానుభావుడు అన్నారు.దేశ నిర్మాణంలో వ్యవసాయ, కార్మిక రంగాల అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు కల్పించడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర ఎంతో గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నత్తి మైసయ్య,జ్ఞానేశ్వర్, అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఉరాటి మహేష్, నరహరి,ఆంజనేయులు యాదవ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మెగా రెడ్డి పై వ్యక్తిగత దూషణలు మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిదులు

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల పక్షాన దీక్షలు చేయొచ్చు సమస్యల సాధన కోసం పోరాడవచ్చు కానీ, ప్రజా సమస్యలు చూపుతూ ఎమ్మెల్యే పై వ్యక్తిగతంగా దూషణలతో అర్ధరహిత ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, గంధం శరవందలు అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చీర్కపల్లి-గొల్లపల్లి రిజర్వాయర్ గత ప్రభుత్వ సహాయం లో ప్రతిపాదించిన విషయం టిఆర్ఎస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ఎదుటివారిని గౌరవిస్తే మనల్ని గౌరవిస్తారు అన్న ఇంగిత జ్ఞానం కూడా లేకపోయింది అన్నారు. ప్రజా సమస్యలు చూపుతూ... ఎమ్మెల్యే మేఘా రెడ్డిన్నీ టార్గెట్ చేసి



మాట్లాడడం సరైంది కాదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులను, జిల్లా కలెక్టర్లకు అర్జీ ద్వారా విన్నవించడం రాజ్యాంగ బద్ధంగా అడగడం బాగుంటుందన్నారు.జైలు గోడలు ముద్దాడితే మాకేంటి... చీర్కపల్లి- గొల్లపల్లి రిజర్వాయర్ను ముద్దాడితే మాకేంటి అని ఎద్దేవా చేశారు. స్పష్టమైన అంశాన్ని మాట్లాడకుండా... నోటికొచ్చిన మాట్లాడి మాట్లాడడం ప్రజా సమస్యల పరిష్కరించడం కాదని, ప్రజా క్షేత్రంలో ఉన్నప్పుడు విలువలు మర్చి వ్యవహరించిన తీరును వారు తప్పు పట్టారు.రిజర్వాయర్ గత ప్రభుత్వంలో 2018లో ప్రతిపాదించి, చెన్నారం , చీర్కపల్లి , గొల్లపల్లి గ్రామాలలో ఉన్న రైతుల ప్రజల భూములు పోతాయని మీకు తెలియదా అన్నారు. అందులో దాదాపుగా 200 ఎకరాల భూమిని టిఆర్ఎస్ లో ఉన్న నాయకులు రెండు ఎకరాలను పట్టా చేయించుకున్న విషయం పై మాట్లాడారు. గత ప్రభుత్వంలో ధర్నా చౌక్ లను లేకుండా చేస్తే.... ప్రజల గోడు వినేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ధర్నా చౌక్ ను పునరుద్ధరిం చిందని గుర్తు చేశారు. పోలీస్ పహార్ ఎమ్మెల్యే తిరుగుతు న్నారు అంటే.గతంలో కూడా మీ నాయకుడికి పోలీస్ పహార్ ఉన్న విషయాన్ని మరిచారన్నారు. వ్యక్తిగత దూషణ మానుకొని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని స్వాగతిస్తూ నడుచుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, కౌన్సిలర్ పీతంబర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జానకి రాములు, ఇర్షాద్ అహ్మద్ , పలువురు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

- మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆధ్వర్యంలో

**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 5:** బాబు జగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకుని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, ప్రముఖ రాజకీయవేత్త అని తెలిపారు. బీహార్‌లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన ఆయన "బాబూజీ"గా ప్రసిద్ధి పొందారు. భారత



పార్లమెంటులో నలభై సంవత్సరాలకు పైగా వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా సేవలందించారు.1935లో అంటరాని వర్గాలకు సమానత్వం సాధించేందుకు అంకితమైన "ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్" సంస్థ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేశారు. అతి పిన్న వయస్సులోనే మంత్రి బాధ్యతలు స్వీకరించి, భారతదేశపు తొలి కార్మిక మంత్రిగా పనిచేశారు. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా సామాజిక న్యాయం రాజ్యాంగంలో ప్రతిబింబించేందుకు కృషి చేశారు. దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి.బాబు జగ్జీవన్ రాం ఆశయాలను కొనసాగిస్తూ, వారి అడుగుజాడల్లో నడవాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మారిశెట్టి గోపీకృష్ణ, ఇన్‌చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, సిస్టమ్ మేనేజర్ అకారి శిరీష్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బొల్లు శ్యాంబాబు, ఉప్పు రవీందర్, తగరం రవి, మామిడిపెల్లి తిరుపతి తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- దళితుల హక్కుల కోసం విశేష కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్

**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 5:**దళితుల హక్కుల కోసం విశేష కృషి చేసిన చిరస్మరణీయుడు బాబు జగ్జీవన్ రావ్ అని దళిత సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం మందమర్రి పట్టణంలోని ఆర్.టి.సి బస్టాండ్ ఆవరణలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ మొయ్య రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్ లు పూల మాల వేశారు. అనంతరం కేక్ ను పట్టణ బీసీ



సంఘం అధ్యక్షులు సకినాల శంకర్, మైనారిటీ సంఘం నాయకులు ఖలీముద్దిన్ కట్ చేయగ అందరూ కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి లీడ్ క్యాప్ జిల్లా అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ లు అధ్యక్షత వహించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు.దళిత హక్కుల సాధనలో జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం అపూర్వమని, దేశ రాజకీయ చరిత్రలో అత్యంత కాలం ప్రజాసేవ చేసిన మహానేతల్లో ఆయన ఒకరని గుర్తుచేశారు. మొయ్య రాంబాబు మాట్లాడుతూ ఇందిరా గాంధీ మంత్రివర్గంలో రైతులకు న్యాయం చేయడానికి ఆయన చేసిన కృషిని స్మరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తుంగపిండి శంకర్, అయిందాల సాగర్, ఆది జాంబవ సంఘం నాయకులు దాసరి రాజనర్సు, బీదునూరి శంకర్, ఉప్పులేటి నరేష్, నెరువట్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు జీడి సారంగం, తుంగపిండి శ్రీనివాస్, నందిపాట రవి, మాల సంఘం నాయకులు కనకం రవి, పల్లె నరసింహులు, యువజన సంఘం నాయకులు కనకం రాజు, కనకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 260 వ నిత్య పూలమాల కార్యక్రమంలో పాల్గొన్న యేరుకల సుధాకర్ గౌడ్



**ఘట్కేసర్ ఏప్రిల్ 5 (ప్రజావాణి):**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద 2006వ వారం నిత్య పూలమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యేరుకల సుధాకర్ గౌడ్ (మాజీ ఎంపీటీసీ బీబీనగర్). అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. తాను మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలందరూ తమ హక్కులకు పొందడానికి కారణమైన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేయటం నా అదృష్టమని తెలిపారు. 5 ఏప్రిల్ నా బాబు జగ్జీవన్ రావు 118 జయంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమానంగా వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మేకల దాస్(అద్యేక్షులు, అంబేద్కర్ యువజన సంఘం), కట్కూరి నర్సింగరావు, బండారి శ్రీనివాస్ (మాజీ ఎంపీపీ, ఘట్‌కేసర్ మండలం), డాక్టర్ మీసాల మల్లేష్ , డాక్టర్ ప్రసాద్ (మాజీ అడిషనల్ డైరెక్టర్, తెలంగాణ ఎయిడ్స్ సొసైటీ), కడుపోళ్ల మల్లేష్ (మాజీ కౌన్సెలర్), మేకల నర్సింగ్ రావు (మాజీ ఎంపీటీసీ), బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం), కె నర్సింగ్ రావు, కడుపోళ్ల బిక్షపతి (వైస్ ప్రెసిడెంట్, అంబేద్కర్ యువజన సంఘం), ఈరీటం శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం), కె సత్యం, మీసాల రాజేష్ కుమార్, గంగారాం అంజయ్య, సి వెంకటేష్, వై సుమన్, ఎన్ సాయి, కడప రవి, కె. నర్సింగ్ రావు, బి. సురేష్ గౌడ్, వై కిరణ్ గౌడ్, సి ఆనంద్, డి శివ కృష్ణ, సి ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు



**మన ప్రజావాణి। పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 6:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీ లో ఆదివారం మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న సూర్య స్వచ్ఛంద సేవ ట్రస్టు కార్యక్రమాలను సర్పంచ్ సుతారి రమాదేవి, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య అభినందించారు. మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారిలో కొందరికి కంటి ఆపరేషన్లు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు.జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు భద్రాద్రి కొత్తగూడెం సూర్య స్వచ్ఛంద సేవ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 300కు పైగా గిరిజనులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కంటి శస్త్రచికిత్సల కోసం మహబూబాబాద్ సూర్య కంటి దవాఖానకు రావాలని నిర్వాహకులు సూచించారు.ఇక ఆళ్లపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ వాసం సుస్మిత నేతృత్వంలో ఈ నెల 12వ తేదీన మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు మాధవరావు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న గిరిజనులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్లమా డిఓఏలు నందిని, శైలజ, ఝాన్సీ, రజిత, సాయి తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తుల గడువు పెంపు.



**బూర్గంపహాడ్ మండలం. మన ప్రజావాణి,. ఏప్రిల్ 5.**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ రుణాల ద్వారా అర్హులైన అభ్యర్థుల రుణాల మంజూరు కొరకు దరఖాస్తు గడువును ఈనెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు మండల పరిషత్ అభివృద్ధి శాఖ అధికారి జమలా రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు.2025 , 26వ సంవత్సరాని కి గాను బ్యాంకు అనుసంధానంతో కలిపి ఇవి ద్విచక్ర వాహనాలు, ద్విచక్ర గూడ్స్, ప్యాసింజర్ వాహనాలు , పశుసంవర్ధక శాఖ రంగాలలో పాడి పశువులు, సోలార్ పంప్ సెట్లు వంటి పథకాలకు అవకాశం కల్పించినట్టు ఆయన తెలిపారు. టీజీబి ఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని హార్డ్ కాపీని సంబంధిత పత్రాలను జతపరిచి గ్రామీణ ప్రాంతాల వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు

# అక్రమ మట్టి రవాణా.

- లక్షల రూపాయల మట్టిని అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా.
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్.





**మంథని. మన ప్రజావాణి.** ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షల రూపాయలు అడివి మట్టిన అక్రమంగా తరలిస్తున్న రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు అనుమతులు లేకుండా అడవిలో ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెలివెత్తుతున్నాయి మంథని మండల పరిధిలోని ఫారెస్ట్ గాడిదుల గండి శివారం ముసళ్ళ అభయారన్యం సమీపంలో ఆదివారం అక్రమంగా కొందరు మట్టి వ్యాపారులు ఎలాంటి అనుమతి లేకుండా వందలాది మట్టి ట్రాక్టర్ ట్రిప్పులు తరలిస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం స్పందించడం లేదు అట్టి మట్టి రవాణా పై అధికారులు దృష్టి సారించి మట్టి మాఫియాను నియంత్రించాలని వాటికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ గోర్రే శీకల సురేష్ డిమాండ్ చేశారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నస్రుల్లాబాద్ ఏప్రిల్ 5 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఈ సందర్భంగా బాబు జగివన్ రామ్ 119 జయంతి అయినా చిత్రపటానికి పూలమాలలు



వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. జీవిత పర్వతం దేశ సేవకే అంకితమైన నవభారత నిర్మాణానికి పునాదులు దర్శకుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లని బాబు జగ్వాన్ రావు దేశానికి చేసిన సేవలు గుర్తు చేసినారు. దేశంలో ఉన్న ప్రతి పౌరుడు ఆయన ఆశ గుర్తు చేసుకుంటూ ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, దళిత సంఘం నాయకులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధానిడాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

- కరెంట్ ఆఫీసు నందు ఉద్యోగులు లైన్ ఇన్స్పెక్టర్ గుల్లి రవీందర్



**జమ్మికుంట ఏప్రిల్ 5 (ప్రజావాణి)**జమ్మికుంట కరెంట్ ఫ్యూస్ ఆఫ్ కాల్. ఆఫీసు నందు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు. భారత మాజీ ఉప ప్రధాని. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119వ జయంతిని ఉద్యోగులు జరుపుకున్నారుహక్కుల కొరకు బిక్షమెతకండి పోరాడి సాధించుకోండి అన్నాడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. భారతదేశ తొలి దళిత. ఉప ప్రధాని. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు. ఉద్యోగులు మరొకసారి బాబు జగ్జీవన్ రామ్ సేవలు స్మరించుకున్నారు.కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ గుల్లి రవీందర్. శ్రీ పెల్లి సాంబయ్య. మహేష్ రవి. గంగారపు రాజయ్య. మద్దూర్ శ్రీనివాస్ నేరెళ్ల పవన్ కుమార్. బిల్ కలెక్టర్. శ్రీపతి రమేష్ వాసాల రామచందర్. గుత్తి సంపత్. తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ప్రారంభం






**మేడిపల్లి మార్చి 05 ( మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సూరజ్ నగర్ కాలనీలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిగురు రేణుక రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, బింగి జంగయ్య యాదవ్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిగురు రేణుక-రవికుమార్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 10 సంవత్సరాలుగా సూరజ్ నగర్ కాలనీలో, గత మూడు సంవత్సరాలుగా అమ్మసాని వెంకట్ రెడ్డి కాలనీ, బొల్లిగూడెం చౌరస్తా తదితర ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరూ వాటిని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు,వివిధ కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం, ఏప్రిల్ 06, 2026
మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ



## డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి ఏప్రిల్ 5:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత దేశ మాజీ ఉప రాష్ట్రపతి డా.బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కొండ బాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలువారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలో స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు..తన జీవితమంతా సమసమజ స్థాపన కోసం కృషి చేశారని కొనియాడారు..

## యువజ్యోతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చేరిపెల్లి రాజు ఎన్నిక



**చెన్నారావుపేట ఎప్రిల్ 5 (ప్రజావాణి):**మండలంలోని పాత ముగ్ధంపురం గ్రామంలో యువజ్యోతి యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత రెండేళ్లుగా అధ్యక్షుడిగా కొనసాగిన గద్దల ప్రశాంత్ పదవీ కాలం ముగియడంతో, గ్రామ ఉపసర్పంచ్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు.అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చేరిపెల్లి రాజును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడిగా సుంకరి రాజు,ప్రచార కార్యదర్శిగా సదిరం రాజు లను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చేరిపెల్లి రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం యొక్క నియమ నిబంధనలకు లోబడి, అందరినీ కలుపుకుంటూ గ్రామాభివృద్ధిలో యువత పాత్రను చాటుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగమిత్రను సద్వినియోచుకోవాలి




**రాయపోల్ ఏప్రిల్ 4 (,ప్రజావాణి.:**సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సిపి రశ్మీ పెరుమల్ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు గాను త్వరలో నిర్వహించనున్న ఉద్యోగ మిత్ర కార్యక్రమంలో భాగంగా రాయపోల్ మండల కేంద్రంలోని నిరుద్యోగ యువతీ యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాయపోల్ ఎస్సై మానస సూచించారు. ఇందుకు సంబంధించిన లింకులని ఇప్పటికే అన్ని గ్రామాల వాట్సాప్ గ్రూపులలో పంపించామని ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి వేడుకలు



**ప్రజావాణి//గోదావరిఖని** రామగుండం: రామగుండం కార్పొరేషన్‌లోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ఆయన 119వ జయంతి వేడుకలను కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ మహంకాళి స్వామి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య తదితరులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ--ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కవ్వంపల్లి సతీష్ అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లుతూ ప్రజలందరూ ఐక్యతతో అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, దళిత బహుజన సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం ద్వారా మజ్జిక పంపిణీ



**ఘట్కేసర్ ఏప్రిల్ 5 (ప్రజావాణి) :**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని శివ రెడ్డి గూడా చౌరస్తా వద్ద లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం ద్వారా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ ప్రజలు ఎండాకాలంలో నీళ్లతో పాటు మజ్జిగ తాగడం చాలా మంచిదని మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ మజ్జిక కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని బచ్చు నగేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ యువజన సంఘం సభ్యులు ఎస్ రామ్ రెడ్డి, బండారి శీను, సి బ్రహ్మం, రామ కృష్ణ రెడ్డి, కోవా యాదగిరి, ఏ కుమారస్వామి, మేకల నర్సింగ్ రావు, కోవా రామ్మోహన్, మారం లక్ష్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, భాస్కర్, అర్జున్, ప్రజలు పాల్గొన్నారు.

## పలాస మున్సిపాలిటీ లో చినుకు పడితే..

- రోడ్లపైకి మురికి నీరు డ్రైనేజ్
- పన్నులు వసూలు చేసే శ్రద్ధ, డ్రైనేజ్ పనులు చేయడం లేదు..





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస మున్సిపాలిటీ లో మురికి కాలవలు నిండిపోయాయి .దీంతో ఆదివారం సాయంకాలము కురిసిన వానకు డ్రైనేజ్ నిండిపోయాయి. మూడు రోడ్లు కూడలి వద్ద డ్రైనేజ్ నిండిపోయి రోడ్డు మీదకు మురికి నీరు రావడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.అలాగే ప్రధాన రోడ్లపై మురికి నీరు రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ డ్రైనేజ్ లో ఉన్న చెత్త చెదారము తో బాధ పడుతున్న ప్రజలను కాపాడాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం..

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 05:**జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తాజాగా నిర్వహించిన దాడుల్లో రేషన్ బియ్యం అక్రమ నిల్వలను పట్టుకోవడంతో పాటు,పేకాట స్థావరంపై దాడి చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ కేసుల వివరాలను వెల్లడించారు,రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై దాడులు కుల్కచర్ల మండల కేంద్రంలో పీడీఎస్(రేషన్) బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తున్నారనే సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా బృందం మెరుపు దాడులు నిర్వహించింది. కుల్కచర్ల గ్రామానికి చెందిన అంగడి ప్రదీప్ (38) తన నివాసంలో నిల్వ ఉంచిన 38 బస్తాల(1900 కిలోలు)బియ్యాన్ని,అలాగే ముగుద రవితేజ (28)తన దుకాణంలో దాచిన 31బస్తాల(1550 కిలోలు)బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మొత్తం 34.5 క్వింటాళ్ల ప్రభుత్వ బియ్యాన్ని సీజ్ చేసి,నిందితులను కుల్కచర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినట్లు ఎస్పీ తెలిపారు.తాండూరులో పేకాట రాయుళ్ల అరెస్ట్ మరో ఘటనలో,తాండూరు పట్టణంలోని మాణిక్‌నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు.ఈ దాడుల్లో బండి శ్యామ్,కె.చందర్,నాస్కంటి నర్సింలు,అలంపల్లి రాము,బిచం రాజు,వి.తిరుపతి అనే ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.3,050 నగదును స్వాధీనం చేసుకుని,తాండూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వివరించారు.ఎస్పీ హెచ్చరిక"జిల్లాలో పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించినా,లేదా బహిరంగ ప్రదేశాల్లో పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా సహించే ప్రసక్తే లేదు.చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడమైనది.ప్రజలు కూడా ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే పోలీసులకు తెలియజేయాలి,అని ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా స్పష్టం చేశారు.

## త్రియేక దేవార్చనాలయంలో ఈస్టర్ పండుగ

- మొక్కలు పంపిణీ చేసిన ఏటిఈసి జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్
- పాల్గొన్న ఫాస్టర్ అమృతరావు, బాలు నాయక్





**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (ఏప్రిల్ 05):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెంలోని త్రియేక దేవార్చనాలయంలో ఏటిఈసీ (అలియన్స్ ఆఫ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ క్లబ్) జిల్లా అధ్యక్షుడు మాలోత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే విద్యా సామగ్రితో పాటు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ యు. అమృతరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పుకు దారి తీస్తాయని అన్నారు. అలాగే విద్యతోనే భవిష్యత్తు బలపడుతుందని, ప్రతి విద్యార్థి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చర్చి సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాస్టర్ డేవిడ్ రాజ్, వెంకటరావు, రమేష్, రాంబాబు, లక్ష్మణ్ నాయక్, నవీన్, చర్చి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అభివృద్ధికి తోడ్పడాలి

- కేంద్రమంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేసిన
- లక్ష్మీనరసింహస్వామి ఆలయకమిటీ బృందం


శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం - బెజ్జంకి
మం॥ బెజ్జంకి - 505 528, జి॥ సిద్దిపేట (తెలంగాణ రాష్ట్రం)

**బెజ్జంకి,ఏప్రిల్ 5(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన అభివృద్ధి కోసం ఆలయ కమిటీ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.ఈ యొక్క వినతిపత్రంలో భాగంగా గుట్టపై ఉన్న ఆలయం చుట్టూ అదనంగా 15 మీటర్ల స్థలం పెంచేందుకు పిల్లర్లు వేసి స్లాబ్ నిర్మాణం చేయాలని, కుట్ట ముందు ఉన్న పాత కమాన్ స్థానంలో నూతన రాజగోపురం నిర్మించాలని సూచించారు. గుట్టపై మరమ్మత్తులు చేపట్టాలని కూడా అభ్యర్థించారు.అలాగే చిలాపూర్ రోడ్డు నుండి గుట్ట వెనుక గుండారం రోడ్డు వరకు 20 అడుగుల వెడల్పుతో 600 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం, వర్షపు నీటి కాలువల ఏర్పాటు చేయాలని కోరారు. గుడి ముందు ధర్మగుండం చుట్టూ సీసీ ప్లాట్‌ఫారం నిర్మాణం, మురుగు నీటి కాలువలు ఏర్పాటు చేయాలని తెలిపారు.వృద్ధులు సులభంగా గుట్టపైకి చేరేందుకు ప్రత్యామ్నాయ రహదారి, పూజల కోసం అన్ని సౌకర్యాలతో విశ్రాంతి భవనం, శాశ్వత తాగునీటి వాటర్ ప్లాంట్, పురుషులు మరియు మహిళల కోసం ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని వినతిలో పేర్కొన్నారు.ఈ అభ్యర్థనలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందిస్తూ దేవస్థాన అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్, డైరెక్టర్లు బర్ల రాజయ్య, బెజుగం విశ్వ ప్రసాద్, గుబిరే చంద్రయ్య, ధోనె శ్యామ్, అయిలేని విజయ, బోనగిరి ప్రభాకర్, ప్రధాన అర్చకులు శేషం మధుసూదనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి టీ-10 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- ఈ నెల 10వ తేదీ నుండి క్రీడలు ప్రారంభం
- రూ. 10,016 ప్రథమ బహుమతి



**చెన్నారావుపేట ఏప్రిల్ 05 ప్రజావాణి :**నేటి సమాజంలో క్రీడలు శారీరక దారుఢ్యానికే కాకుండా, క్రీడాకారుల మధ్య ఐక్యతను మరియు స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్ పేర్కొన్నారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో టోర్నమెంట్ వివరాలను వెల్లడించారు.కాలనీకి చెందిన కీర్తిశేషులు బర్ల దేవదాసు జ్ఞాపకార్థం వారి కుమారుడు బర్ల శ్రీకాంత్ ఆర్థిక సౌజన్యంతో, ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి టీ-10 క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 10 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు.
ప్రథమ బహుమతి రూ. 10,016/-
ద్వితీయ బహుమతి రూ. 5,016/- లుగా తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...మండలంలోని క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల జట్లు ఈ నెల 10వ తేదీ ఉదయం వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.పేర్ల నమోదుకై సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు సింగిరెడ్డి అనిల్: 8186065663,బర్ల కార్తీక్: 6281678563,సాధు సాత్విక్: 9392113946,నర్మెట ఈశ్వర్: 9866114226లలో సాంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు సాధు నర్సింగరావు, మాజీ అధ్యక్షులు జంగిలి కిరణ్, మాధసి ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, బర్ల కార్తీక్, సతీష్, ఈశ్వర్, ప్రవీణ్, సాత్విక్, బింటు, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల్ని- పర్యావరణాన్ని కాపాడితేనే దేశం అభివృద్ధి చెందుతుంది...

- భద్రాచలం ఎంఈఓ రమ




**భద్రాచలం మన ప్రజావాణి (ఏప్రిల్ 05):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన" బాలికల విద్యా ఆరోగ్య పరిరక్షణ "సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. రమ పాల్గొని ప్రతి విద్యార్థి జీవితంలో సుప్రీంకోర్టు సలహాలు, సూచనలు ప్రభుత్వాలు పాటించి, నెలసరి కార్యక్రమానికి అవసరమైన శానిటేషన్, నాప్కిన్సును మొత్తం 5000 మంది విద్యార్థులకు సంవత్సరానికి కావలసిన బయోడేబుల్, శానిటేషన్ ప్యాడ్స్ ను విద్యార్థిని విద్యార్థులకు, మహిళలకు ఉచితంగా అందజేసి మనమందరం కనీస బాధ్యతగా ఇచ్చి వారికి ఆరోగ్యంపట్ల సరైన అవగాహన కల్పించి, దేశ అభివృద్ధిలో ఆడబిడ్డల అభివృద్ధి చాలా కీలకమైనది. ఎంత గొప్ప నిర్ణయాన్ని ప్రపంచ పర్యావరణ సంస్థ తీసుకొని పనిచేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు జాతీయ కార్యదర్శి కళాసాగర్, ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర, ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, జాతీయ కార్యదర్శి సాగర్, సహాయ కార్యదర్శి ఉపేందర్ యాదవ్, ఉపాధ్యక్షురాలు శిల్పిక, రాష్ట్ర కార్యదర్శి క్రాంతి నాయుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శ్యామ్ నాయుడు, పాల్వంచ పట్టణ అధ్యక్షురాలు శ్వేతా నాయుడు , మణుగూరు మండల అధ్యక్షుడు సైదాబాబు నాయుడు, రాష్ట్ర కోఆర్డినేటర్ శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ భారత్, వంశీ, అద్విత్, లక్ష్మణ్, పర్యావరణ కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## మాజీ విఆర్ఓ గాదె బాల్ రెడ్డి మృతి పట్ల నాయకుల నివాళులు




**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథరెడ్డి గారి తండ్రి అయిన మాజీ విఆర్ఓ, కామ్రేడ్ గాదె బాల్ రెడ్డి గారు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తెరాస జిల్లా నాయకులు సాంబారీ కొమురయ్య మరియు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం గాదె బాల్ రెడ్డి గారి చిత్రపటానికి తెరాస జిల్లా నాయకులు సాంబారీ కొమురయ్య, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, అరుకల తిరుపతి రెడ్డి, ప్రజావాణి విలేకరి అనిల్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గాదె బాల్ రెడ్డి గారు ప్రజలకు అంకితభావంతో సేవలందించిన వ్యక్తి అని కొనియాడారు. వారి మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# తాళ్లపల్లి గ్రామపంచాయతీలో రోడ్డు వివాదం...

**- ప్లాట్ యజమానుల ఆందోళన - ప్లాట్ కొనుగోలు చేసిన తర్వాత రోడ్డును కబ్జా చేశారంటూ ఆరోపణలు - న్యాయం చేయాలని బాధితుల డిమాండ్**






నేను సర్పంచ్ ఉన్నప్పుడు కంకర మట్టి రోడ్డు వేశాను ఇక్కడ మహేందర్ గౌడ్






**షాబాద్// మార్చి 13( ప్రజావాణి )**షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన భూమిని కొంత కాలం క్రితం గ్రామస్తులు కొనుగోలు చేసి వెంచర్ చేసి ప్లాట్లు అమ్మారు.ఆ ప్లాట్ కు దారి లేదని ఇప్పుడు వివాదం చెలరేగింది.వివరాల్లోకి వెళితే... తాళ్ళపల్లి కి చెందిన బండోని వేణు ప్లాట్ కొనుగోలు చేసిన భూమి విషయంలో వివాదం తలెత్తింది. వేణు తెలిపిన వివరాల ప్రకారం, తాను తాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్లాట్‌ను కొనుగోలు చేసే ముందు భూమి హద్దులు, రోడ్డు మార్గం తదితర అంశాలను నిర్ధారించుకుని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే తాను భూమి కొనుగోలు చేసిన తర్వాత పక్కనున్న భూమి యజమాని రోడ్డు లేదని చెప్పుతూ, అందరూ ఉపయోగించే రోడ్డును కబ్జా చేస్తున్నాడని ఆరోపించారు. సంబంధిత వ్యక్తి తాను ప్లాట్ కొనుగోలు చేసిన పట్టాదారు కుటుంబానికి చెందిన మేనమామ కొడుకు అని తెలిపారు. ఇదే రహదారి ద్వారా మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ కూడా వేశారని,గతంలో నాగర్ గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో తాళ్లపల్లి కరెంట్ ఆఫీస్ ఎదుటి నుంచి భవాని నగర్ కాలనీ చివరి వరకు కంకర రోడ్డును వేసినట్లు వేణు పేర్కొన్నారు. ఈ రోడ్డును గ్రామస్థులు,ప్లాట్ యజమానులు అందరూ ఉపయోగిస్తున్నారని చెప్పారు.అయితే ప్రస్తుతం ఆ వ్యక్తి రోడ్డుపై కడీలు వేసి దాన్ని తన సొంతం పొలంలో కలుపుకున్నాడని అన్నారు.ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు ఇంకా పరిష్కారం లభించలేదని చెప్పారు. ప్లాట్ యజమానులందరూ కలిసి ఆ వ్యక్తి భూమిని అడగడం లేదని, అందరూ వెళ్లే రోడ్డును మాత్రమే ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. అయితే ఆ వ్యక్తి రోడ్డుకు తనకు సంబంధం లేదని చెప్పి ఇబ్బంది పెడుతున్నాడని వారు





ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు భూమి పరిస్థితిని పరిశీలించి తమకు తగిన న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. శ్రీనివాస్ ఇచ్చిన వివరణ గ్రామపంచాయతీ, పెద్దల ముందు ఎవరి వద్ద భూమి కొన్నారు వారిని అడగండి.వారు 6 పీట్ల దారి వదిలితే నేను వదులుతానని తెలిపారు. నేను మాజీసర్పంచ్ ఉన్నప్పుడు మహేందర్ గౌడ్ వివరణలి మళ్లీ ఎప్పుడు కూడా నా భార్య సర్పంచ్ నేను ముందుకుంఉడి చూపిస్తాను

అవును ఇదే రూట్లోదారి నేను కంకర మట్టి రోడ్డు వేశాను కావాలంటే తోవీ చూడండి కంకర మట్టి తేలుతుంది మహేందర్ గౌడ్ అని చెప్పాడు శ్రీనివాస్ వెంటనే రోడ్డు ఈడవాలని తెలిపారు...





ప్లాట్ యజమాని వేణు నాకు నయం చేయండి సార్



అవును 100 గజాలు ప్లాట్ అమ్మిన నేను రోడ్ ఆరు ఫీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా



## ఆ హీరో నన్ను తిట్టాడు.. ఆరోజు చాలా గొడవ జరిగింది.. షాకింగ్ విషయం చెప్పిన జేడీ చక్రవర్తి

నటుడు జేడీ చక్రవర్తి తన కెరీర్‌లోని పలు ఆసక్తికరమైన సంఘటనలను, ముఖ్యంగా తన బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ గా భావించిన వాటిని గతంలో ఒక ఇంటర్వ్యూలో వివరించారు. వాటిలో నాగార్జునతో శివ చిత్రం షూటింగ్‌లో జరిగిన ఒక సంఘటన కీలకం. ఈ సంఘటన హైలైట్ కేఫ్‌లో చోటుచేసుకుంది. జేడీ చక్రవర్తి కొత్త నటుడిగా తన మొదటి సినిమా షూటింగ్‌లో ఉండగా, నాగార్జున గారు అప్పటికే స్టార్‌డమ్‌లో ఉన్నారు. ఆయన బయటికి వస్తుండగా జేడీ చక్రవర్తి అనుకోకుండా ఢీకొన్నారట. దీనిపై నాగార్జున కోపంగా మాట్లాడటం, చూసుకొని నడవవా.? అని అనడం, అనంతరం జేడీ చక్రవర్తిని కొట్టడం జరిగిందని వివరించారు. మొదట అది ఒక పెద్ద గొడవగా, బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ గా అనిపించినప్పటికీ, ఇది నిజానికి ముందుగా ప్రణాళిక చేసిన ఒక ఫైట్ సీక్వెన్స్ అని జేడీ చక్రవర్తి వెల్లడించారు.అప్పుడు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, గోపాల్ రెడ్డిలు ఈ సన్నివేశాన్ని క్యాండిడ్‌గా చిత్రీకరించాలని నిర్ణయించారని, ఇది శివ సినిమాలో ఇరానీ కేఫ్ ఫైట్‌గా ప్రసిద్ధి చెందిందని ఆయన వివరించారు. ఈ సంఘటన కేవలం సినిమా చిత్రీకరణలో భాగంగా జరిగిందని, అందుకే ఇది గుడ్ ఎక్స్‌పీరియన్స్ అని అన్నారు. అయితే, తన అసలైన బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ హీరోయిన్ ఆమలతో జరిగిన ఒక ఇబ్బందికర సంఘటన అని జేడీ చక్రవర్తి పేర్కొన్నారు. శ్రీదేవి తర్వాత తాను ఎక్కువగా ఆరాధించే నటి అమల అని ఆయన తెలిపారు. ఒక సన్నివేశం చిత్రీకరణ జరుగుతున్నప్పుడు, పాఠశాల నుంచి ఎవరో ఒక అమ్మాయిపై రాళ్లు విసురుతున్నారని జేడీ చక్రవర్తి గమనించారు. అమల అప్పటికే పుష్పక్ వంటి చిత్రాలలో నటించి తనకు ఎంతో అభిమానమని, అందుకే ఆ విషయం చెప్పడానికి ఉత్సాహంగా అమల వద్దకు వెళ్లినప్పుడు, తాను చెప్పదలచుకున్న విషయాన్ని సరిగ్గా వ్యక్తం చేయలేకపోయానని అన్నారు.

సమ్మర్ సమ్మర్, సో అండ్ సో అని తడబడినప్పుడు, అమల ఎవరో రాళ్లు విసురుతున్నారని చెప్పదలుచుకున్నారా?" అని ప్రశ్నించడం తనకు చాలా అవమానకరంగా, ఇబ్బందికరంగా అనిపించిందని జేడీ చక్రవర్తి గుర్తుచేసుకున్నారు. ఇవి కాకుండా, వ్యతిరేకతను కూడా వెల్లడించారు. తెలుగు భాషలో తనకు ఇష్టం లేని ఏకైక పదం అన్నయ్య అని ఆయన స్పష్టం చేశారు. బావ అనే పదంపై ఎక్కువ జేడీ చక్రవర్తికి అన్నయ్య అనే పదంపై ఉన్న వ్యతిరేకతను కూడా వెల్లడించారు. తెలుగు భాషలో తనకు ఇష్టం లేని ఏకైక పదం అన్నయ్య అని ఆయన స్పష్టం చేశారు. బావ అనే పదంపై ఎక్కువ ఇష్టం ఉందని పేర్కొన్నారు. అలాగే, నాగార్జున హీరోగా నటించిన సినిమాలో తాను మొదటిసారి నటించగా, నాగచైతన్య హీరోగా ఉన్న జోష్ చిత్రంలో విలన్‌గా చేశానని తెలిపారు. ఈ సంఘటనలన్నీ తన సినిమా ప్రయాణంలో భాగమేనని జేడీ చక్రవర్తి వివరించారు.

## అందాల ముద్దుగుమ్మ రిద్ది కుమార్..

ఈ అమ్మడు రాజ్ తరుణ్ హీరోగా నటించిన లవర్ అనే సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసింది. లవర్ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది రిద్ది కుమార్. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది.ఈ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. రాధేశ్యామ్ సినిమాలో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు.

ఈ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. రాధేశ్యామ్ సినిమాలో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు.ఇటీవలే ప్రభాస్ హీరోగా నటించిన రాజా సాబ్ సినిమాలో నటించింది. రాజా సాబ్ సినిమాలో ఓ హీరోయిన్ గా నటించింది కానీ ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. రాజాసాబ్ సినిమాలో గ్లామరస్ గా కనిపించి కవ్వించింది ఈ సుందరి. ఇటీవలే ప్రభాస్ హీరోగా నటించిన రాజా సాబ్ సినిమాలో నటించింది. రాజా సాబ్ సినిమాలో ఓ హీరోయిన్ గా నటించింది కానీ ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. రాజాసాబ్ సినిమాలో గ్లామరస్ గా కనిపించి కవ్వించింది ఈ సుందరి. కానీ తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోతుంది. అలాగే అటు మలయాళంలోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. నెట్టింట గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ కవ్విస్తుంది. కానీ తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోతుంది. అలాగే అటు మలయాళంలోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. నెట్టింట గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ కవ్విస్తుంది. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుంది. ప్రస్తుతం గ్లామర్ రోల్స్ లోనూ కనిపిస్తూ మెప్పిస్తుంది రిద్ది కుమార్.

కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుంది. ప్రస్తుతం గ్లామర్ రోల్స్ లోనూ కనిపిస్తూ మెప్పిస్తుంది రిద్ది కుమార్.





## దుమ్మురేపిన డెకాయిట్ ట్రైలర్.. అడవి శేష్ ఇరగదీశాడబ్బా..!

యంగ్ హీరో అడవి శేష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ డెకాయిట్. వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు అడవి శేష్. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. ఈ క్రమంలోనే ఇప్పుడు డెకాయిట్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమా నుంచి తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. ఈ సినిమా ట్రైలర్ సినిమా పై అంచనాలు పెంచేసింది.డెకాయిట్ కథ ఒక మాజీ ప్రేమ జంట చుట్టూ తిరుగుతుంది. ఒకప్పుడు ఒకరినొకరు ప్రేమించిన ఈ జంట, అనుకోని పరిస్థితుల వల్ల విడిపోతారు. ఆ తర్వాత జరిగిన సంఘటనల వల్ల ఒకరు జైలుకి వెళ్ళడం, మరొకరి ద్రోహం వంటి అంశాల చుట్టూ ఈ సినిమా తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ట్రైలర్ లో స్టంట్స్ చాలా నేచురల్‌గా ఉండటం, సినిమాకు ఒక హాలీవుడ్ తరహా ఫీల్ ఇస్తుంది. ట్రైలర్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా కీలక పాత్ర పోషించింది. డార్క్ టోన్‌కు సరిపోయేలా మ్యూజిక్ ఉండటం వల్ల ప్రతి సీన్ మరింత ఇంపాక్ట్‌ఫుల్‌గా కనిపిస్తుంది. విజువల్స్ కూడా స్టైలిష్‌గా, ఇంటెన్స్‌గా ఉండటం సినిమా క్వాలిటీని తెలియజేస్తుంది.ఈ ట్రైలర్ చూసినటి అంశాల చుట్టూ ఈ సినిమా తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ట్రైలర్ లో స్టంట్స్ చాలా నేచురల్‌గా ఉండటం, సినిమాకు ఒక తర్వాత, సినిమా మీద ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగిందని చెప్పాలి.ఇక అడవి శేష్‌కు జోడీగా ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. షానీల్ డియో ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అన్నపూర్ణ స్టూడియోస్ ఢ సోనీ పిక్చర్స్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్ లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఏప్రిల్ 10న డెకాయిట్ సినిమా గ్రాండ్ గా విడుదలకానుంది

## దడపుట్టించే సైకో క్రైమ్ థ్రిల్లర్ ఇది.. చూడటం మొదలు పెడితే కళ్ళు తిప్పరంతే

:




ప్రస్తుతం ఓటీటీలో సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ సినిమాలదే హవా. భాషతో సంబంధం లేకుండా ఈ జానర్ సినిమాలు, సిరీస్ లను చూసేస్తున్నారు ఆడియెన్స్. ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగానే ఓటీటీ సంస్థలు కూడా ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు, వెబ్ సిరీస్ లను ఆయా భాషల్లోకి అనువాదం చేసి మరీ స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నాయి. అలా కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చిన ఓ వెబ్ సిరీస్ టాప్ ట్రెండింగ్ లో కొనసాగుతోంది. సాధారణంగా ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ల మూవీస్, వెబ్ సిరీస్ లలో కిల్లర్ లేదా క్రిమినల్ ఎవరన్నది చివరి దాకా రివీల్ చేయరు. కానీ ఈ సిరీస్ లో మాత్రం రెండో ఎపిసోడ్ లోనే సీరియల్ కిల్లర్ ను రివీల్ చేస్తారు. అతను హత్యలు ఎలా చేస్తున్నాడో చూపిస్తారు. అయినా ఈ సిరీస్ ఆసక్తిని కోల్పోదు. ఈ సిరీస్ కథ మొత్తం ఓ సీరియల్ కిల్లర్ కేసు చుట్టూనే తిరుగుతుంది. అతి చిన్న వయస్సులో ముంబై నగరానికి డీసిపి అయిన రీటా ఫెరారియా ఈ కేసును ఒక ఛాలెంజింగ్ గా తీసుకుంటుంది. ఉన్నట్లుండి నగరంలో వరుసగా హత్యలు జరుగుతూ ఉంటాయి. ఆ హత్యలు కూడా ఒకే పంథాలో జరుగుతుంటాయి. ఓ సీరియల్ కిల్లర్ పోలీసులకు ఒక చిన్న క్లూ కూడా వదలకుండా చాలా పకడ్బందీగా ఈ మర్డర్లు చేస్తుంటాడు.



## క్యూట్ బ్యూటీ శివాని నాగారం అదరగొట్టిందిగా

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. సినిమా సినిమాకు కొత్త కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. ఈ క్రమంలోనే ముద్దుగుమ్మ శివాని నాగరం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఈ అమ్మడు కేవలం నటి మాత్రమే కాదు గాయని , కూచిపూడి నృత్యకారిణి కూడా.ఈ ముద్దుగుమ్మ 2024లో విడుదలైన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో ఆమె సుహాస్ సరసన లక్ష్మి పాత్రలో నటించి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఈ ముద్దుగుమ్మ 2024లో విడుదలైన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో ఆమె సుహాస్ సరసన లక్ష్మి పాత్రలో నటించి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.శివాని ఈ అవకాశాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చిన ఆడిషన్ మెసేజ్ ద్వారా పొందింది, మొదట హీరోయిన్ స్నేహితురాలి పాత్ర కోసం వెళ్లి, తర్వాత హీరోయిన్‌గా ఎంపికైంది. ఇక ఇటీవలే ఈ సుందరి లిటిల్ హార్ట్స్ అనే సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.శివాని ఈ అవకాశాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చిన ఆడిషన్ మెసేజ్ ద్వారా పొందింది, మొదట హీరోయిన్ స్నేహితురాలి పాత్ర కోసం వెళ్లి, తర్వాత హీరోయిన్‌గా ఎంపికైంది. ఇక ఇటీవలే ఈ సుందరి లిటిల్ హార్ట్స్ అనే సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.అంతేకాకుండా, శివాని గాయనిగా కూడా తన ప్రతిభను చూపించింది, ఆరంభం అనే సినిమాలో అమాయకంగా అనే పాటను ఆలపించింది, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ.. తన ఫొటోలతో అభిమానులను ఆకర్షిస్తోంది.అంతేకాకుండా, శివాని గాయనిగా కూడా తన ప్రతిభను చూపించింది, ఆరంభం అనే సినిమాలో అమాయకంగా అనే పాటను ఆలపించింది, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ.. తన ఫొటోలతో అభిమానులను ఆకర్షిస్తోంది.ఆమె మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటుంది ఈ భామ. ఇటీవలే సుహాస్ సరసన హే బలవంత్ అనే సినిమాలో నటించింది. ఆమె తన సహజమైన అందం, నటనా నైపుణ్యంతో యువతలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది. శివాని హైదరాబాద్‌కు చెందిన తెలుగు అమ్మాయి. తెలుగు నటీమణులకు సినిమా రంగంలో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటుంది ఈ భామ. ఇటీవలే సుహాస్ సరసన హే బలవంత్ అనే సినిమాలో నటించింది.

శివాని

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com